నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
ఆదివారం | 4 జనవరి 2026 | పేజీలు 8



# అట్టహాసం.. ప్రమాణ స్వీకారోత్సవం







## కనుల పండుగగా జరిగిన తెదేపా ఒంగోలు పార్లమెంట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం

## అధ్యక్షులుగా డాక్టర్ ఉగ్రతో పాటు, సభ్యుల ప్రమాణం

## భారీ సంఖ్యలో తరలివచ్చిన తెదేపా శ్రేణులు

సూర్యప్రతినిధి, ఒంగోలు

రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కసిగా పనిచేసి, వైసిపిని అడ్రస్ లేకుండా చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎస్ జీవిఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన టీడీపీ ఒంగోలు పార్లమెంటు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉగ్ర నరసింహారెడ్డితో పాటు, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి మరో 30 ఏళ్లు తిరుగులేదని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా ముందుకు పోతుందన్నారు. ప్రకాశం జిల్లాలో తెదేపా నాయకులంతా కలిసి పని చేస్తుండడం మంచి పరిణామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పార్టీ కోసం ఎంత క్రమశిక్షణతో పనిచేస్తారో మహానాడు విజయవంతాన్ని బట్టి చెప్పవచ్చునన్నారు. మన జిల్లాలో మొదలుపెట్టిన మహానాడు.. అధికారం వచ్చేంత వరకు కూడా తెలుగుదేశం పార్టీకి ప్రకాశం జిల్లాలో ముందుందన్నారు. ముఖ్యమంత్రికి చిరస్థాయిగా ఈ ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఆయన మదిలో ఉందన్నారు. కాబట్టి ఈ జిల్లాకి అభివృద్ధి పనులు చేయడంలో వారు కీలకంగా

మిగతా 8లో

# సేమ్.. ఫార్ములా?!

## నేలబారు రాజకీయాలకు పెట్టింది పేరు

## వైసీపీని వెంటాడుతున్న గత పాపాలు

## అధికారం పోయినా అహంకారం తగ్గని వైనం

## ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలో మరికొందరు నాయకులు

**ఒక ఎదురుదెబ్బ మనిషిని మారుస్తుంది.. ఒక ఓటమి పార్టీలకు కనివిప్పు కలిగిస్తుంది. మరి అలాంటి ఓటమి కాకుండా.. ఊహించని ఘోరపరాజయం ఎదురైతే..! ఆ పార్టీ ఇంకెంత మారాలి..? ఎన్ని దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి..? సహజంగానే సమూలంగా అధినేత నుంచి నాయకుల వరకు అందరూ మారతారు. మారాలని చూస్తారు కూడా.. కానీ.. వైసీపీలో అధినేతే కాదు, ఆ పార్టీ నాయకుల్లోనూ ఎటువంటి వంటి మార్పు కనిపించడం లేదు. ఎలాంటి ఆత్మ విచారం కూడా బయటకు రాలేదు. ఏ మాత్రం మార్పులేని మనుషులుగా మిగిలిపోయారు!**

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాజకీయాలు అంటే విశ్వసనీయత ఉండడం.. హుందాగా రాజకీయాలు చేయడం.. విమర్శకు ప్రతి విమర్శలు చేసుకోవడం సహజం.. ఇది రాజకీయాల్లో సహజంగా జరుగుతున్న పరిణామాలు. కానీ గత ఐదేళ్ల కాలంలో వైసీపీ పూర్తిగా నేలబారు రాజకీయాలు చేసి నవ్వుల పాలైంది. జిల్లా రాజకీయాలను ఆ పార్టీ పూర్తిగా మార్చేసింది. హుందాగా రాజకీయాలు చేయాల్సిన నేతలు చౌకబారు విమర్శలు చేయడం, రాజకీయ విమర్శలను పక్కన పెట్టి అధికార



మదంతో వ్యక్తిగత దూషణలు, దాడులు, ప్రతిదాడులకు చేయడం వంటి పరిణామాలతో జిల్లాలో రాజకీయాలను పూర్తిగా మార్చేసిన వైసీపీ నేతలు ఇప్పుడు నేలబారు రాజకీయాలు చేస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో టీడీపీ ఎమ్మెల్యేలను సైతం పక్కన పెట్టి.. నియోజక వర్గాల్లో ఇన్‌ఛార్జిలుగా వ్యవహరించిన నాయకులే అన్నీ తామై వ్యవహరించారు. శిలాపలకాల మొదలు, నియోజకవర్గాల్లో ఏ కార్యక్రమం జరిగినా.. వారిదే పెత్తనమంతా సాగింది. అయితే ఇప్పుడు అటువంటి వాటిని జీర్ణించుకోలేకపోతున్న వైసీపీ నాయకులు

మిగతా 6లో





# కలెక్టరేట్‌లో లిఫ్ట్ ప్రారంభించిన మంత్రులు, ఎంపి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పరిపాలన కార్యాలయమైన కలెక్టరేట్లో లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కొత్తగా ఏర్పాటు చేసిన లిఫ్టును జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బి.ఎన్. విజయ్ కుమార్, ముత్తుమల అశోక్ రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, ఎర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, డిఆర్ఓ బి.చిన ఓబులేసు, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపినాయక్, అధికారులు పాల్గొన్నారు. రూ.27 లక్షలతో ఏర్పాటు చేసిన ఈ లిఫ్టు కోసం మాగుంట శ్రీనివాసులు రెడ్డి తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి ఆర్థిక సహకారం అందించారు. అనంతరం ఈ లిఫ్టులో వారు పైకి వెళ్లి కలెక్టరేట్ ఫండ్స్ నుంచి రూ.12.3 లక్షలు వెచ్చించి ఆధునీకరించిన మినీ కాన్ఫరెన్స్ హాలును ప్రారంభించారు.





ఒంగోలు నగరంలోని ఏ1 కన్వెన్షన్ హాలులో శనివారం జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలి

పర్చూరు, మేజర్ న్యూస్: గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని. నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రాజ మోహన్ రావు అధ్యక్షతన శనివారం పర్చూరులోని కొల్లా వారి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాజ మోహన్ రావు మాట్లాడుతూ, గుంటూరు ఛానల్ ను పెదనందిపాడు వరకే పరిమితం చేయడంవల్ల పర్చూరు తో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు సాగు, నీటి తోపాటు త్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందని. కావున గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగింపుకు భూసమీకరణకు కావలసిన నిధులు మంజూరు చేసి గుంటూరు చానల్ ను పర్చూరు వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో అంకమ్మ చౌదరి, గడ్డిపాటి శ్రీనివాసరావు, ఒగ్గిశెట్టి నరసిం హారావు, రావి రమణయ్య చౌదరి, రావి రామనాథం బాబు, భ్రమరాంబ, జగన్నాథం, అడ్డగడ వెంకటేశ్వర్లు మరియు పర్చూరు ప్రాంత రైతులు పాల్గొన్నారు.



## ఆటిజం సెంటర్ కోసం స్థల పరిశీలన

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల శ్రేయస్సుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు రాష్ట్రంలో 175 ఆటిజం సెంటర్లను ప్రారంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని బాపట్ల జిల్లా ఐ.ఇ కోఆర్డినేటర్ ఏం.జ్యోత్స్న పేర్కొన్నారు. ఇంకొల్లు మండలం ఆటిజం సెంటర్ కొసం ఇంకొల్లు పి.ఎం.శ్రీ ఉన్నత పాఠశాలలో స్థలాన్ని పరిశీలించామన్నారు. ఇంటి వద్దనే విద్య కార్యక్రమంలో భాగంగా షేక్ మునిబ అనే పాప ఇంటికి వెళ్లి పరిశీలించారు. తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆమె వెంట మండల విద్యాశాఖ అధికారి సామ్రాజ్యం, ఏ. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు జి.బాలకృష్ణ,, ఐ.ఆర్.పి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారికి లక్ష తమలపాకుల పూజ శనివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాత‘ కాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ తదుపరివేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ చేశారు. వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ ఉష్ణవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ తదనంతరం 11ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు లక్ష తమలపాకులు పూజ కార్యక్రమము నిర్వహించారు. తదనంతరం స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా కొల్లూరు మండలం అవులవారిపాలెం కు చెందిన సమ్మెట సుజాత,కుమారుడు వెంకటసాయి శ్రీ హర్ష, కోడలు విమలాదేవి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు, అర్చకులు ఉభయదాతలను భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అనగానిని కలిసిన డిఆర్‌డిఏ ప్రాజెక్టు మేనేజర్



రేపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ని శనివారం డి ఆర్ డి ఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రవీంద్ర కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# షార్ట్ సర్క్యూట్‌తో హార్బర్‌లో బోటు దగ్ధం





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తో బోటు దగ్ధమైన సంఘటన నిజాంపట్నం హార్బర్ లో శనివారం ఉదయం జరిగింది.సంబంధిత అధికారులు, మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం గ్రామానికి చెందిన సున్నంపూడి గోవిందరాజులు గల బోట్ నెంబర్ ఐ ఎన్ డి పీ, జి 4, యం యం, 10 ఎఫ్ఎన్ జడ్ం 316 నెంబర్ గల బోటు నిజాంపట్నం హార్బర్ నుండి సముద్రంలో చేప్లల్ల వేటకు బయలుదేరే సమయానికి బోటు డ్రైవర్ ఇంజన్ స్టాట్ చేయగానే ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడి బోటులో మంటలు ఏర్పడ్డాయి దానికి తోడు బోటులో డీజిల్ ఆయిల్ నిల్వ లు ఉండేసరికి మంటలు వేగంగా చెలరేగి బోటు స్థానికులు చూస్తుండగానే రేవులో పూర్తిగా కాలిపోయింది.అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికి బోటు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో బోర్డు డ్రైవర్ కొక్కిలిగడ్డ కొండలు కి తీవ్ర గాయాలు అయ్యాయి అతనిని వెంటనే 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.అతనిని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు పరామర్శించారు.సమాచారం అందుకున్న రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, మరియు బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు సంఘట స్థలానికి చేరుకుని పరిశీలించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని బాధితులను పరామర్శించి వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. జరిగిన సంఘటనను పోలీసులు, మరియు అధికారులు వివరాలు సేకరించి చేస్తున్నారు.

## నాదెండ్ల బ్రహ్మయ్య చౌదరికి నేతల అభినందనలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన నాదెండ్ల బ్రహ్మయ్య చౌదరి శనివారం తాడేపల్లి ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి పుల్లలచెరువు మండలం నుంచి పలువురు నాయకులు, అభ్యర్థులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బ్రహ్మయ్య చౌదరి బాధ్యతలు స్వీకరించడం పట్ల కమ్మ సంఘాలు,తెలుగు దేశం పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.ఇదే రోజు ఒంగోలులో ప్రకాశం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి కూడా జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పగ్గాలు చేపట్టారు. పార్టీ కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ రెండు కార్యక్రమాలకు పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, నాయకులు గద్దె మల్లయ్య, సామ్రాట్ తోపాటు యర్రగొండపాలెం టిడిపి మండల కన్వీనర్ చిట్యాల వెంగళ రెడ్డి నాదెండ్ల బ్రహ్మయ్య చౌదరి మరియు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగ్ర ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లిన నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పార్లమెంటు టిడిపి పార్టీ అధ్యక్షుడు గా ప్రమాణ స్వీకారం చేయనున్న అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి అలుపెరగని సేవకుడిగా ప్రజలే దేవుళ్ళు ప్రజాస్వామ్యం దేవాలయం అన్న మాట కట్టుబడి ఉండే బడుగు బలహీనవర్గాల డైనమిక్ లీడర్ కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం కోసం హను మంతుని పాడు మండలం పార్టీ అధ్యక్షులు సానికొమ్మూ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నందనవనం పంచాయతీ పాపిరెడ్డి పల్లి మంగమ్మపల్లి బూతు నెంబర్ 10 లో బయ ల్దేరిన నాయకులు కార్యకర్తలు అభిమానులు టీడీపి పార్టీ కుటుంబ సభ్యులు మహిళలు బూత్ కన్వీనర్ గిద్ద వెంకటేశ్వర్లు మాజీ బూత్ కన్వీనర్ మండల ఎస్సీ సెల్ కార్యదర్శి మురారి శ్రీను వాసులు నందనవనం ప్రధాన కార్యదర్శి పరిష పోగు భాస్కర్ నందనవనం పంచాయతీ మాజి ఎంపిటిసి కోదమల కృపాయ్య, మంగమ్మపల్లి టీడీపి సీనియర్ నాయకులు పి.ఇశ్రాయేలు, కోద టమల జాను, పి.అనిల్, పి.జయ ప్రకాష్, నందనవనం ఆర్గనైజింగ్ సెక్రటరీ సభ్యులు రోశయ్య, గణేష్, ఉషా ఏడుకొండలు, రమేష్, ఆర్.రవికుమార్. మహిళలు, కెఎస్ఎస్ సభ్యులు విమల, నందనవనం గ్రామ పంచాయతీ యువ నాయకుడు రావినూతల ఆర్కే పాల్గొనడం జరిగినది.

## గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి ఫూలే



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అణచివేతకు గురైన వర్గాల విద్య, మహిళా సాధికారత కోసం తన జీవితాన్నే అంకితం చేసిన భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి ఫూలే అని సిద్ధార్థ హైస్కూల్ డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్ రెడ్డి, ఎం అండ్ డి కే డైరెక్టర్ వేముల వీరయ్య పేర్కొన్నారు.పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామంలోని సిద్ధార్థ హైస్కూల్, పుల్లలచెరువు మండల కేంద్రంలోని ఎం అండ్ డి కే పాఠశాలలో శనివారం సావిత్రి బాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్స్ పాల్, తంగిరాల అంజి రెడ్డి, ఎం అండ్ డి కే డైరెక్టర్ వేముల వీరయ్య పాల్గొని సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని, ముఖ్యంగా విద్యార్థులు ఆమె జీవితం నుంచి ప్రేరణ పొందుతూ విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యా యులు, విద్యా ర్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి ఫూలే ఆశయాలను స్మరించుకున్నారు.



## శివ ముక్కోటి వేడుకలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శివ ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని శైవ దేవాలయాలు శనివారం తెల్లవారు జామునండిభక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోనే శివాలయాలలో భక్తులు దర్శించుకునే విధంగా స్వామివారలను ఉత్తర భారతదేశంలో భక్తులకు కల్పించారు.శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాల టయంలో వేంచేసి ఉన్న నగరాజస్వామి,శ్రీ జనార్ధన స్వామి,శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి,శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ హేమ విఠలేశ్వర స్వామి,శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం,అద్దేపల్లి శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవాలయాలలో శివ ముక్కోటి వేడుకలు జరి గాయి.ఈ కార్యక్రమాలను తూను గుంట్ల సాయిబాబా, కొడాలి శంకర్రావు,కొడాలి పానకాల రావు,కొడాలి లక్ష్మీకాంతరావు లు,మద్దుల రాంప్రకాష్, సువర్ణాచారి,కరుణ శ్రీనివాసరావులు పర్యవేక్షించారు.భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ ముక్కోటి



చినగంజం, మేజర్ న్యూస్: గంగా పార్వతీ సమేత చిదంబరేశ్వర స్వామి ఆలయంలో శివ ముక్కోటి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుద్రోత్సవం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భం గా 11 రుద్రాలు అభిషేకం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో శివ ముక్కోటి పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. అనం తరం చిన్నగంజాం పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొల్లిపర అప్పారావు, కాకుమాను రాము తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ముత్తుములకు ఘన సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాల ఉద్యోగులు మాల మహానాడు అధ్యక్షులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో మాల ఉద్యోగుల జేఏసీ జి. శామ్యూల్ రాజ్, పి.కృపా రక్షణ్, టెంట్ హౌస్ దాస్, లొక్కు రమేష్, యం.నెమలిగుండం, జె.యెహూన్ రాజ్, సిహెచ్. రాబర్ట్, బి.కృష్ణ, యం.యేసు రత్నం, జి.ఓబుల్, యం.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ కందుల ఓబులరెడ్డి 33వ వర్ధంతి



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: స్వర్గీయ శ్రీ కందుల ఓబులరెడ్డి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మాజీమంత్రి కందుల వంశ మనిదీపం. దేశ స్వాతంత్రం కోసం ఆస్తులన్నీ త్యజించి జైళ్లలో సైతం మగ్గిన రాయలసీమ రత్నం. నీతి, నిజాయితీలకు నిలువెత్తు సాక్షి. దూరాలోచన, లోతైన పరిశీలన, ప్రగతి కోసమై పాలన, నిజాయితీకి నిలువెత్తు దర్పణం .1972 లో కొత్తగా ఏర్పడిన ప్రకాశం జిల్లాలో మార్కాపురం డివిజన్ కలిపినప్పుడు ఈ ప్రాంత ప్రయోజనాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని నిరంతరం పోరాడిన మగమహారాజు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం 1980 ప్రాంతంలో అప్పటి ముఖ్యమంత్రి అంజయ్య ని ఒప్పించి, ప్రాజెక్టు ప్రతిపాదన చేసి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేపించారు .ప్రజా శ్రేయస్సే ఊపిరిగా, జీవితాన్ని కర్పూరంగా వెలిగించి. రాజకీయ విలువలకై ఎందరో నాయకులను ఎదిరించిన ధీశాలి. ప్రజల హృదయాలలో నివసిస్తున్న దివ్యమూర్తి. సుదీర్ఘ 35 సంవత్సరాలుగా శాసనసభ్యులు, ఆర్టీసీ చైర్మన్‌గా వ్యవసాయ, ఆటవీ, పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల శాఖామాత్యులుగా, "పుల్లరి" విధానాన్ని రద్దుచేసి, నీటిపారుదల రంగంలో అవిశ్రాంతంగా కృషిచేసిన గుండ్లకమ్మ ప్రాజెక్ట్ సార్ధక నామధేయులు. రైతు భాంధవుడు, ప్రజలతో మమేకమైన మహామనిషి స్వర్గీయ కందుల ఓబులరెడ్డి అని కొనియాడారు. మార్కాపురం డివిజన్లో ఆర్ధికంగా అణగారిన అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, ఆర్ధికంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన సమాజం కోసం ఎనలేని కృషి చేసారు. విద్య వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వేలాది మందికి సహాయ సహకారాలు అందించారు. వందలాది మందికి వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశం కల్పించారు. ఓబులరెడ్డి రైతుకు, వ్యవసాయ రంగానికి నీటిపారుదల రంగంలో చేసిన సేవను ప్రభుత్వం గుర్తించి ప్రకాశం జిల్లా గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టుకు ఓబులరెడ్డి పేరు పెట్టి జాతికి అంకితం చేసి ఆయన పేరు చిరస్మరణీయం చేసారు. ఈనాడు ఓబుల రెడ్డి 33 వ వర్ధంతి సందర్బంగా కందుల గౌతమ్ నాగి రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కాలేజీ ఎదురుగా ఉన్న ఓబుల రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి అయన అభిమానులు , సన్నిహితులు, శిష్యులు అనుయాయులు ఆ మహానుభావున్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది.



## ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు గా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి ఒంగోలులో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి కనిగిరి మండల టిడిపి నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు .ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలోపట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి,ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్, నీలిశెట్టి అంజినాయుడు, కొట్టే నాగప్రసాద్,కొలిపర్తి మారుతీకుమార్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా సామూహిక గోదాదేవి వ్రతాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం కె. అగ్రహారంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ధనుర్మాస కార్యక్రమాలు 19వ రోజుకు చేరుకున్నాయి. భక్తిశ్రద్ధలతో గోదాదేవి వ్రత కార్యక్రమాలలో 19 మంది దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలలో శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా పుష్పలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిద్దా హనుమంతరావు దంప తులు, రవి రామానుజాచార్యులు, పూజారి వెంకటేష్, రవి, దామోదర్ రావు, కోట బాలకృష్ణ, హరి, రాంబాబు, శీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## భూ హక్కులపై సమగ్ర ప్రణాళిక

### నూతన పాసు పుస్తకాల పంపిణీలో తహసీల్దార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రైతుల భూహకులను మరింత భద్రపరిచే సమగ్రమైన ప్రణాళికను ప్రభుత్వం రూపొందించడం జరిగిందని చీమకుర్తి తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి మండలంలోని పి. నాయుడుపాలెం, బండ్లమూడి గ్రామాలలో రీ సర్వే అనంతరం రాజా ముద్రతో ప్రచురితమైన నూతన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రతి రైతు భూమి వివరాలు స్పష్టంగా తప్పులు లేకుండా భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండే విధంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పి. నాయుడుపాలెంలో 45కు పైగా నూతన పాస్ పుస్తకాలను, బండ్లమూడి లో 30కు పైగా నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తహసిల్దార్ ఆర్. బ్రహ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. మౌనిక శ్రీలక్ష్మి, గ్రామ రెవెన్యూ అధికారి నారపురెడ్డి, టిడిపి పార్టీ నాయకులు ఇస్తర్ల ఏడుకొండలు, శ్రీనివాస్ రెడ్డి,సుబ్బారెడ్డి మరియు సచివాలయ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తరువాత ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ, మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే కృషి భారత విద్యా చరిత్రలో నిలిచింది. బాలికలు చదువుకోవాలన్న ఆమె ధృఢ సంకల్పం నేటి సమాజానికి దిశానిర్దేశం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అవకాశాలు కల్పించడమే కాక, మహిళలపై ఉన్న వివక్షను ఎదుర్కొంటూ తన జీవితాన్ని అంకితమిచ్చిన మహానుభావురాలు ఆమె అని అన్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి యువతీ లోకానికి సావిత్రిబాయి జీవితం ఒక ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## మంజులాకు సౌత్ ఇండియా అవార్డు ప్రదానం

### ఘనంగా సత్కరించిన చైతన్య ఉపాధ్యాయ సంఘం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు మండలం ఎంపిపి సిఈ స్కూల్‌లో పని చేస్తున్న వై. మంజులకు అరుదైన గౌరవం దక్కింది. గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథి విచ్చేసిన బిసివైపి అధ్యక్షులు రామచంద్ర యాదవ్ చేతుల మీదగా మంజులా అవార్డును అందుకున్నారు. అనంతరం ఘనంగా సత్కరించారు. అవార్డు రావడంపై మంజులా ఆనందం వ్యక్తం చేసింది.

## రైతులకు రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

జరుగుమల్లి మేజర్‌న్యూస్: ప్రభుత్వ రాజముద్రతో రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు మాట్లాడుతూ ఈ సర్వే ప్రాంతాలలో భాగంగా నీ సర్వే పూర్తి అయిన రైతులకు ప్రభుత్వం రాజముద్రతో ముద్రించబడిన ఈ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు అనంతరం రైతులకు ఈ పట్టాదాల పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ పంపిణీ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పి మురళి అగ్రికల్చర్ ఏవో ఐ కాశీ విశ్వనాథ్ ఆర్ ఐ ప్రసన్నలక్ష్మి వీఆర్వోలు గ్రామ టిడిపి నాయకులు ఆరికట్ల రమణయ్య నలదల రామారావు జీవీ వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి సురేంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని మహిళల అక్షరాస్యత కోసం పరితపించిన మహనీయురాలు స్వర్గీయ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సైదా ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల పూలదండలేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ నేత మార్కాపురం జిల్లా సాధన సమితి రథసారథి షేక్ సైదాని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, సిపిఎం పట్టణ అధ్యక్షులు ఏడుకొండలు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ ఖాసీం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, సిఐటియు జిల్లా అధ్యక్షులు రూబెన్, కర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, వెలౌరే పార్టీ మార్కాపూర్ పట్టణ అధ్యక్షులు షేక్ రసూల్, ఎంపీ జి ఏ పార్టీ నాయకులు షేక్ మీరావాలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్లా, ఖాసిం, ఇమ్రాన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.


**NAME CHANGE**

I, AHAD SD (New Name) S/o. SYED NAZEER (Old Name) NAZEER SD (New Name), previously called SYED AHAD (Old Name) resident of D. No.6-10-24-11/2A, Bala Vidya nikethan School Street, 21 Ward, Repalle, Bapatla District - 522265, Andhra Pradesh. Have changed my name from SYED AHAD (Old Name) to AHAD SD (New Name) Father Name SYED NAZEER (Old Name) to NAZEER SD (New Name). Henceforth I am being called as AHAD SD (New Name) for all purposes.



**ADDANKI MUNICIPALITY**

**E-Procurement Tender Notice - 2nd Call**

| S. No. | Tender Notice Nos | Name of the Work | Estimate Amount (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1. | 117/NIT/2025-26 & 118/NIT/2025-26 | Construction of Town Hall in Addanki Municipality under CSR Grants & Formation of GSB Road, under BPS 2019 & LRS 2020 Grants | 340.00 |

Download Start Date & Time : 03/01/2026 4.30 PM
Download End Date & Time : 09/01/2026 3.00 PM
Receipts of Bids end Date & Time : 09/01/2026 3.30 PM
PQ Stage Opening Date & Time : 09/01/2026 3.35 PM
For further details visit "www.eprocurement.gov.in"
Contact Phone No. : 7331143660

Commissioner,
Addanki Municipality

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## శ్రీ త్రిపురాంబ త్రిపురాంతకేశ్వరస్వామి గిరి ప్రదక్షిణలో భక్తులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే రాతి శిలా శ్రీ చక్రంపై రాక్షసభక్తులు నిర్మించిన ఏకైకసుప్రసిద్ధ శివాలయం శ్రీ త్రిపురాంబ త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రం త్రిపురాంతక క్షేత్రం. ఆరుద్ర నక్షత్రం లో వచ్చిన పౌర్ణమి రోజున సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో శివ హర హర అంటూ శివనామస్మరణతో గిరి





ప్రదక్షిణ చేశారు. ఈ ప్రదక్షిణలో పాల్గొన్న వారికి కొందరు భక్తులు మజ్జిగ మంచినీళ్లు ఉపహారముగా ఫలహారం అందజేసి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవస్థానం వారు ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వనాథ శర్మ ఈ కార్యక్రమంలో ఆలయ చరిత్రను భక్తులకు వివరించారు.

## నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను సందర్శించిన ఎంపి మాగుంట



సూర్య ప్రతినిధి, మార్కాపురం మేజర్‌న్యూస్: ఇటీవల నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడిన సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను సందర్శిం చిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివా సులు రెడ్డి, కందుల రామిరెడ్డి ఈ సందర్భంగా స్థానిక తహసి ల్దార్ చిరంజీవి ఎంపీని కలిసి అభినందనలు తెలిపారు.



# రూ.48 లక్షలతో నూతన రహదారులకు శంకుస్థాపన

వేటపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పరచాలనే సంకల్పంతో చీరాల నియోజకవర్గంలో అభి వృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొత్తం రూ.11 కోట్ల నిధులను మంజూరు చేయించామని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సిమెంట్ రహదారుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలకమని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే తమ





లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఆగకుండా కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు జనార్దన్, సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సీతారామాం జనేయులు, నియోజకవర్గ తెలుగు రైతు విభాగం అధ్యక్షులు పోలకం చంద్రశేఖర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పల్లపోలు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పేరిసెట్ల బాల చంద్ర, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు కవిత, మండల తెలుగు యువత అధ్యక్షులు పర్వత రెడ్డి నాగు, జనసేన నాయకులు ఆర్కే నాయుడు ,కిరణ్, పసుపులేటి సాయి, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, స్థానిక పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టడంపై స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కారం చేయటమే కూటమి లక్ష్యం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల ప్రజా వేదిక "ప్రజాదర్బార్" అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజాదరారే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో తెలియచేశారు. నివాస స్థలాలు, పక్కా గ ృహాలు దివ్యాంగ పెన్షన్లు, సామాజిక పెన్షన్లు మరియు పొలాలకు విద్యుత్ సమస్యలు, గ్రామాల్లోని సమస్యల పై ప్రజలు



ఎమ్మెల్యేకు అర్జీలు అందచేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని ఎమ్మె ల్యే ఆదేశించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి సమస్యల పరిష్కారానికి తామున్నామంటూ ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామన్నారు.

# నిత్య పూజలందుకుంటున్న గణపేశ్వరస్వామి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామం పశ్చిమ భాగాన గల నాగార్జునసాగర్ కుడి కాలువ పక్కనే ప్రసిద్ధి గాంచిన పురాతనమైన బ్రహ్మ సూత్రములు కలిగిన శ్రీ గణపేశ్వర స్వామి వారికి కార్తీకమాసం నుండి నిత్య పూజలు ఘనంగా జరుగుతున్నాయి.. ఈ ఆలయంలోని గణపేశ్వర స్వామి వారికి అభిషేకం పూజలు చేసి దర్శించుకున్న వారికి కోరిన కోర్కెలు నెరవేరిన వారు నిత్యం కౌతా సాయి శర్మ వేదమంత్రాలతో అభిషేకం నిర్వహించి దూప దీప నైవేద్యం సమర్పణ చేస్తున్నారు గణపవరం గ్రామానికి చెందిన నూనె పెద్ద మల్లారెడ్డి కుమారుడు ఉమానరసింహారెడ్డి నిత్యం అమ ృతాభిషేకం చేసుకుని దర్శించుకుంటున్నారు. భక్తులు. కాగా ఈ ఆలయాన్ని ఓ



నలభై సంవత్సరాల క్రితం కొందరు దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలు నిర్వహించి న వారు ఏడాదిలో గానే శివుడు సర్ప రూపంలో కాటు వేయగా మ ృతి చెందారు. వారు మృతి చెందిన కొద్దిరోజులకు గుప్త నిధుల వేటలో మ ృతి చెందిన వారు ఉన్నారని శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్న పురాతన సామెతలు గుర్తు చేస్తున్నాయి. ఇంతటి శక్తివంతమైన గణపేశ్వర స్వామి వారికి అభిషేకం పూజలు చూసుకున్న వారికి కోరిన కోరికలు నెరవేరి కుటుంబమంతా ఆర్థిక అభివ ృద్ధితోపాటు ఆరోగ్యంగా ఐశ్వర్యంగా వ ృద్ధిచెబుతారని పండితులు గ్రామ పెద్దలు చెబుతున్నారు ఇంతటి శక్తివంతమైన శివుని దర్శించుకుని పూజలు నిర్వహిస్తే కోర్కెలు తప్పకుండా నెరవేరుతాయని సుధూరు ప్రాంతాలను కూడా వచ్చి ఇక్కడ పూజలు అభిషేకములు చేసుకుని దర్శించుకుంటున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి జిల్లా ప్రెస్‌క్లబ్ విశేష కృషి



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ విశేష కృషి చేయడం శుభ పరిమాణం అని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ మూడవ వార్షికోత్సవ కార్యక్ర మాన్ని పట్టణంలోని ది తాలూకా రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ భవనంలో నిర్వహించారు. ఈ వార్షికో త్సవ సభకు ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, డిఎంహెచ్ఓ విజయమ్మ, ఆ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ సమాజంలో జరుగు తున్న మంచి చెడులను ప్రజలకు తెలియజేసేది జర్న లిస్టులని వారికి సమాజంలో ఎంతో ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ కల్పించాలన్నారు. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్య ంలో విలేకరుల సంక్షేమానికి కృషి చేయడం సంతోషం అన్నారు. మీడియా రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పాటు అనంతరం ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసి మీడియా మిత్రులకు చేదోడుగా నిలవడం గొప్ప విషయమని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులకు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రమాద బీమా 10 లక్షల పాలసీ,విజయ హాస్పిటల్, శంకర్ హైకేర్ ఆధ్వర్యంలో వైద్య సదుపాయాలు కల్పించడం మంచి కార్యక్రమం అన్నారు. మీడియా మిత్రులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని సమాజం లో మంచి చేయడం కోసం మీడియా మిత్రులు మరింత ముందుకు నడవాలి అన్నారు. విజయ హాస్పిటల్ ప్రతినిధి మనోజ్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులకు తమ వంతు వైద్య సేవలు అందించేందుకు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అవకాశం కల్పించిందని మీడియా మిత్రులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య సేవలను అందిస్తామని వివరించారు. శంకర్ కంటి వైద్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మీడియా మిత్రులకు ఏదైనా కంటి సమస్య వస్తే తమ వైద్యశాలలో ఉచిత సేవలు అందించడంతో పాటు, కంటికి ఆపరేషన్ చేయవలసిన పరిస్థితి వస్తే తమ వైద్యశాల సహకారంతో ఉచితంగా ఆపరేషన్ చేసి కంటి చూపుకు సమస్య లేకుండా చేస్తామన్నారు. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ మీడియా మిత్రుల సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యులకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా పాలసీ కట్టించామ న్నారు. వివిధ వైద్యశాలలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేశామని వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పుడు సైకో ఫోటోలు.. ఇప్పుడు రాజముద్ర: ఎమ్మెల్యే ఇంటూరి

**విక్కిరాలపేటలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**

**రైతులంటే చంద్రబాబుకు ఎంతో ప్రేమ**

**పాస్ పుస్తకాల్లో తప్పులన్నీ అధికారులు వారంలో సరిచేయాలని ఎమ్మెల్యే ఆదేశం**



కందుకూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు రైతులంటే వల్లమాలిన ప్రేమ అని, ఏడాదికి 20వేల రూపాయలు చొప్పున రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. విక్కిరాలపేటలో పాసుపుస్తకాలు పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సైకో ముఖ్యమంత్రి పాస్ పుస్తకాల మీద, హద్దురాళ్లపైన తన ఫోటో వేసుకొని వికృతానందం పొందారని విమర్శించారు. రీసర్వే పేరుతో రైతులను ఇబ్బందులు పాలు చేశారని, అవన్నీ రైతులు గుర్తుపెట్టుకుని గత ఎన్ని కల్లో కూటమి ప్రభుత్వానికి పట్టంకట్టారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాత పాసు పుస్తకాల స్థానంలో, రాజ ముద్రతో కూడిన పుస్తకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు. 495మంది రైతులకు సరికొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను స్వయంగా పంపిణీ చేశారు. గతంలో జగన్ ఫోటో ఉన్న పాసుపుస్తకాల స్థానంలో ప్రభుత్వ ముద్రతో కూడిన పుస్తకాలు అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రస్తుత అందజేస్తున్న 495 పాస్ పుస్తకాలలో ఇంకా కొన్ని తప్పులు కనిపిస్తున్నా యని, వాటిని వారంలోపు సరి చేయాల్సిందేనని అధికారులకు ఎమ్మెల్యే అల్టిమేటం జారీ చేశారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవన నిర్మాణం, చెక్ డాం పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గ్రామస్తుల కు హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో అనాలోచిత నిర్ణయాల వల్ల పల్లెల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచి పోయిందని ఎమ్మెల్యే నాగేశ్వరావు అన్నారు. మండల ఇన్చార్జి తహసిల్దార్ హుస్సేన్ మండల అభి వృద్ధి అధికారి రతన్ జ్యోతి డి ఎల్ పి ఓ కృష్ణ మోహన్, మండల వ్యవసాయ అధికారి ఎస్కే అబ్దుల్‌రహీం, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి కిరణ్, మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి పార్టీ నాయకులు, మన్నం శ్రీనివాసులు, గంగవరపు బ్రహ్మయ్య, గంగవరపు నారాయణ, పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సొంత నూతలపాడు ఎమ్మెల్యే బి.యన్. విజయ్ కుమార్ కార్యాలయంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని 27 మంది బాధితులకు 14 లక్షల 27, 132 రూపాయలు విలువచేసే సీఎం. రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి, మండలాల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తెళ్ళ మనోజ్ కుమార్, గొట్టిపాటి రాఘవరావులు, టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, అలియాస్ పి.ఎస్.ఆర్. తదితరులు పాల్గొన్నారు.



## వెల్లంపల్లి రైతులు తమ భూములను రికార్డులలో నమోదు చేయాలని తహసీల్దార్‌కు వినతి

త్రిపురాంతకం మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు అగ్రహా రీ కు ల దగ్గర భూములు కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న వారి భూములను కొందరు సాగులో ఉన్న రైతుల పేర్లను రెవెన్యూ రికార్డుల నుండి తొలగించి రాజకీయ సంబంధమైన ఉన్నత వర్గాలకు ఒక మహిళవిక్రయించారని దీంతో తమ అన్యాయం జరిగిందని శనివారం మండల రెవెన్యూ తాసిల్దార్ కు బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని వినతి పత్రం సమర్పించారు.. గత 15 ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమ పేర్లను రెవెన్యూ రికార్డులో నుంచి తొలగించారని ఇప్పటికీ తాము తమ భూముల్లో సాగులో ఉన్నామని రికార్డులలో పేరు నమోదు చేయకపోవడం వల్ల బ్యాంకుల్లో రుణసహాయం పొందలేకపోతున్నామని కేవలం బ్రతుకుతెరువు కోసం కొనుగోలు చేసిన భూములను తమకు చెందకుండా మరొకరికి అన్యాక్రాంతంగా రిజిస్టర్ చేయడం న్యాయసమతం కాదని తమకు న్యాయం చేకూర్చాలని ఉన్న అధికారులకు తెలియజేయాలని కోరుతూ వెల్లంపల్లి, లేళ్ళపల్లి గ్రామాల పేద రైతులు తాసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

# రెడ్ మార్కు పడింది!!

**బిపిఎస్‌లో దరఖాస్తు చేసుకోని అనధికారిక కట్టడాలకు రెడ్ మార్క్ వేసిన ఒఎంసి అధికారులు**

**వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని నోటీసులు జారీ**

**బిపిఎస్, ఎల్ఆర్ఎస్ స్కీంలపై అధికారులతో సమావేశం నిర్వహించిన కమిషనర్**





ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బిపిఎస్)లో రెగ్యులర్ చేసుకోవడానికి ముందుకు రాని పెద్ద భవనాలను గుర్తించి వాటి గోడలమీద బిపిఎస్ -2025 అని రెడ్ అక్షరాలతో రాస్తున్నారు. అనధికారిక కట్టడాలకు ఈపాటికే నోటీసులు జారీ చేసినా బిపిఎస్‌లో దరఖాస్తు చేసుకోని కట్టడాలను గుర్తించి వాటికి రెడ్ మార్క్ వేసి సదరు భవన యజమానులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. బిపిఎస్‌లో నిర్ణీత గడువు లోగా దరఖాస్తు చేసుకోకపోతే అనధికారిక కట్టడాలను చట్ట ప్రకారం తొలగిస్తామని స్పష్టంగా చెబుతున్నారు. వెంటనే మీ భవనాలను క్రమ బద్ధీకరించుకోవాలని వారికి సూచిస్తున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటి ప్లానర్ జడ్ సుధాకర్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది శనివారం ఈ రెడ్ మార్కి వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలో సుమారు 30 పెద్ద అనధికారిక కట్టడాలు గుర్తించి వాటికి రెడ్ మార్క్‌లు వేశారు. ఈసందర్భంగా కమిషనర్ కె వెంకటేశ్వరరావు శనివారం కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 23వతేది చివరి తేది అని వివరించారు. ఈలోపు అనధికారిక లే అవుట్లను క్రమ బద్ధీకరించుకునేలా చూడాలని ఆదేశించారు. బిపిఎస్ కోసం దరఖాస్తు చేసుకునే వారికి మార్చి 11 చివరి గడువు అని వివరించారు. బిపిఎస్ కోసం ఇప్పటి వరకు నగరపాలక సంస్థకు 534 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 257 దరఖాస్తులను ఆమోదించామని వివరించారు. బిపిఎస్ ద్వారా రూ.70కోట్లు, ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.30కోట్లు వెరసి సుమారు రూ.100 కోట్లు నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈరెండు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా పట్టణ ప్రణాళికా విభాగం, సచివాలయం సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎసిపి సుధాకర్, టిపిఓ బాబురావు, టిపిఎస్ రసూల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ భూమి.. మీ హక్కు

**ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శనివారం ఒంగోలు మండల పరిధిలోని చేజర్ల గ్రామంలో ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి దామచర్ల ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఆర్డీవో, అధికారులు సమక్షంలో రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ మీ భూమిపై మీకు హక్కు ఉంటుందని, గత ప్రభుత్వం ఎవ్వరి బొమ్మలు వేయలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ జరుగుతుందన్నారు. అన్నీ వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ టిడిపి నాయకులు, ప్రజలు ఉన్నారు.

# ప్రజలకు పారదర్శక పాలన అందించాలి



చీరాల, మేజర్‌న్యూస్: కేంద్రమంత్రి పెమ్మసానిని కలిసిన ఎమ్మెల్యే ఏలూరి ఎమ్మెల్యేను కలిసిన మొక్కలు బహుకరించి శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీవోలు, ఎంఆర్ఓ పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు నూతన సంవత్సరం సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరం లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాం క్షించారు. అదేవిధంగా నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో బాపట్ల ఆర్డీవో గ్లోరియా, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, చిన్నగంజాం ఎంఆర్ఓ ప్రభా కర్, మార్టూరు ఎమ్మార్వో ప్రశాంతిలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల మొక్కలను బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతూ ప్రజలకు సుపరిపాలన అందించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమన్వయంతో పని చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక పాలన అందించాలని, అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

# సేమ్.. ఫార్ములా?!

**మొదటి పేజీ తరువాయి** అధికార పార్టీ నేతల పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది.

**విషం చిమ్మడమే వాళ్ల పని**

పాలనా వైఫల్యాలతో ప్రజలను నిండా ముంచేసిన వైసీపీ.. సర్వశక్తులూ ఒడ్డుతున్న ప్రభుత్వంపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకుందనే విమర్శలు లేకపోలేదు. ప్రతి చిన్న విషయాన్ని కూడా బూతద్దంలో చూపిస్తూ.. ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దలపై విమర్శనాస్త్రాలను సంధిస్తోంది. చింత చచ్చినా పులుపు చావలేదనట్లుగా వైసీపీ నాయకుల తీరు ఉంది. అధికారం పోయినా.. అహంకారం ఏ మాత్రం తగ్గలేదనే విమర్శలు లేకపోలేదు. గత ఎన్నికల్లో 11 స్థానాలకే పరిమితమైనప్పటికీ, వైసీపీ నాయకుల తీరులో మాత్రం మార్పు కనిపించడం లేదు. అధికారం పోయి ఏడాదిన్నర దాటి పోయినా జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో నాయకులు ఇంకా అధికార దర్పంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉండడం గమనార్హం. ఒక రకంగా చెప్పాలంటే కొందరు వైసీపీ నాయకుల ప్రవర్తన సైకో మనస్తత్వాన్ని తెలియజేస్తోంది.

ఒక వైపు పార్టీని బలోపేతం చేసుకొని, ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తూ వచ్చే ఎన్నికల నాటికి బలోపేతం కావాల్సిన వైసీపీ పార్టీ నాయకులు.. ప్రభుత్వం, కూటమి నాయకులనే టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు. దీనిని ఎవరూ కూడా హర్షించే పరిస్థితిలో లేరు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో తప్పులు ఉంటే వాటిని లేవనెత్తి సరిదిద్దే ప్రయత్నం చేయాల్సిన నాయకులు వ్యక్తిగతంగా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలను టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు.

**పత్తాలేని మరికొందరు**

అధికారంలో ఉన్నప్పుడు, ఎన్నికల సమయంలో మళ్లీ అధికారం మాదే అనే ధీమాతో పెత్తనం చెలాయించిన నాయకులు ఎన్నికల తరువాత చిత్తగించారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు అండగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు సొంత వ్యాపారాల్లో నిమగ్నమైయ్యారు. పైగా వైసీపీ అధినేత జగన్ పిలుపునిస్తున్న పార్టీ కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం లేదు. దీనిని బట్టి చూస్తే కొందరు కేవలం తమ వ్యాపారాలను పెంచుకోవడానికే పార్టీల్లోకి వచ్చి.. అధికారంలో ఉన్నప్పుడు పెత్తనం చెలాయించడానికేనా అంటూ సామాన్య ప్రజలు పెదవి విరుస్తున్నారు. పార్టీ, ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటే గ్రామాల్లో పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తలు మనో ధైర్యంతో ఉంటారు. తమకు ఏ కష్టం వచ్చినా నాయకుడు అనే వాడు అందుబాటులో ఉన్నాడని, తమ బాధలు, ఆవేదనను వారికి చెప్పుకోవచ్చని అనుకుంటారు. కానీ, ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత నియోజకవర్గాలకు దూరమై హైదరాబాద్, బెంగుళూరు వంటి నగరాల్లో వ్యాపారాలు చేసుకుంటున్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు సైతం సొంత పార్టీలోని కార్యకర్తలకు సైతం అండగా నిలిచే పరిస్థితి కనిపించడం లేదు.

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి



సూర్య ప్రతినిధి, మార్కాపురం: మహాత్మా గాంధీ పేరుతో 2006 ఫిబ్రవరి 2 వ తేదీన గ్రామీణ పేదలకు, రైతులకు, కర్షకులకు ఉపాధి కల్పన కోసం ఏర్పాటుచేసిన నారేగా పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అధ్యక్షతన పట్నం లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పక్షాల నేతలు, కార్మిక ,కర్షక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం గ్రామీణ చిన్న , సన్నకారు రైతులకు, బడుగు బలహీన వర్గాలు వలసల బాట పట్టకుండా వారికి ఉపాధి కల్పించడం కోసం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఆనాటి నుండి ఈనాటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కోట్లాదిమందికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరిందని అలాంటి మహెూన్నత పథకాన్ని మహాత్మా గాంధీ పేరుని తొలగించి విబిజి రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొని రావడం ఎన్డీఏ కూటమి దివాలా కోరుతారనికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఈ దేశంలోని అల్ప సంఖ్యాక వర్గాలకు రక్షణ ఏర్పడుతుందని అందరం ఏకమై బిజెపి నల్ల చట్టాలను వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా రైతు సంఘం నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ హయాంలో రైతులు అన్ని విధాలుగా నష్టపోయారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# పలు విభాగాల ఏర్పాటుకు ప్రదేశాలను జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ పరిశీలన



సూర్య ప్రతినిధి, మార్కాపురం: నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని శనివారం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని, వివిధ విభాగాల నిర్వహణకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఎస్పీ పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్బీ, స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, డిపిఓ తదితర కీలక విభాగాలను ఏర్పాటు చేయుటకు అనువైన పలు ప్రదేశాలను జిల్లా ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ కార్యాలయానికి అనుబంధంగా ఉన్న క్వార్టర్స్ చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశీలించి, అక్కడ మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన వసతులను మెరుగుపరచాలని, కార్యాలయాల్లో సమర్థవంతమైన నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి యు నాగరాజు,ఎఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ యం. శ్రీనివాసరావు, మార్కాపురం సిఐ యం. సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్ఐలు సైదులు బాబు మార్కాపురం రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, పెద్దారవీడు ఎస్సై సాంబశివయ్య మరియు సిబ్బంది ఉన్నారు.

# ప్రజల నాడి తెలిసిన డాక్టర్ ఉగ్ర అన్న ఉగ్రరూపంతో ప్రకాశంలో తెలుగుదేశం పార్టీ మరింతగా వికసిస్తుంది

### ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా ఉగ్ర ప్రమాణస్వీకార మహోత్సవంలో గొట్టిపాటి లక్ష్మీ



ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ రథసారధిగా... అధ్యక్షునిగా... శనివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. c డా. ఉగ్ర నరసింహ రెడ్డి గారు ప్రజల నాడీ తెలిసిన డాక్టర్ గారు నాకు ఆయన స్ఫూర్తిదాయకం. ఓడిన చోటే గెలవాలని ప్రజల మధ్య ఉండి ప్రజలతో ఉండి తిరిగి కనిగిరిలో తెలుగుదేశం జెండాను ఎగురవేసిన ప్రజానాయకుడు మన ఉగ్ర అన్న. ఆయనకు మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు ప్రకాశం జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం ఎంతో శుభ పరిణామం. గడిచిన ఎన్నికల్లో దర్శి, ఎర్రగొండపాలెం వంటి మా నియోజకవర్గాలలో స్వల్ప తేడాతో మేము ఓడిపోయాము తిరిగి నియోజకవర్గాల్లో తెలుగుదేశం జెండా ఎగరవేసేందుకు ఉగ్ర నరసింహ రెడ్డి అన్న ఒక నాడీ తెలిసిన డాక్టర్గా మాకు అండగా ఉంటారని మాకు స్ఫూర్తిగా నిలుస్తారని నేను బలంగా నమ్ముతున్నాను. ఒక డాక్టర్గా గుంటూరులో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కనిగిరిలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజల్లో ఉండి ప్రజల కోసం పనిచేసి తిరిగి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. అదే స్ఫూర్తితో నేను నరసరావు పేటలో ఒక వైద్యురాలుగా ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఉగ్ర అన్నలాంటి పెద్దల స్ఫూర్తిని అందుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారాలోకేష్‌బాబు సంపూర్ణ సహకారంతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత తీసుకొని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నాను. అదేవిధంగా పెద్దలు సీనియర్ నాయకులు దామచర్ల జనార్ధన్, అదేవిధంగా మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ నాకెంతో అండదండగా ఉండి నన్ను ముందుకు నడిపిస్తున్నారు. అదేవిధంగా మా గౌరవ ఎంపీ గారైన మాగుంట శ్రీనివాసరెడ్డి మంత్రి డోలాబాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవి కుమార్, జిల్లాలోని శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం సంపూర్ణ సహకారంతో ముందుకు వెళుతున్నాం. తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి, నాయకులకు, అందుబాటులో ఉంటూ ప్రకాశంలో తెలుగుదేశాన్ని వికసింప చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి మంత్రి డోలాబాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, జిల్లాలోని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ముత్తుమూల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఎలూరు సాంభశివరావు, దీచీ విజయ్ కుమార్, ఎం ఎం కొండయ్య, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, జిల్లాలోని కార్పొరేషన్ చైర్మన్‌లు దామచర్ల సత్య, నూకసాని బాలాజీ గారు, పొడపాటి తెజేశ్విని, ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుచిత్ర ముప్పవరపు (సుచిత్ర వీరయ్య చౌదరి), ఒంగోలు మేయర్ సుజాత ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## రవిప్రియ మాల్‌లో రోజ్ ఫ్యాషన్ స్టూడియో రెండో బ్రాంచ్





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రవి ప్రియా మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రోజ్ ఫ్యాషన్ స్టూడియో 2వ బ్రాంచ్‌ను జనసేన నాయకులు కంది రవిశంకర్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులను వారు అభినందించారు. రోజ్ ఫ్యాషన్ స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ మౌనిక మాట్లాడుతూ రోజ్ ఫ్యాషన్ స్టూడియోను 2018 నుండి హైదరాబాద్ లో దిగ్విజయంగా నడుపుతున్నామని అక్కడ ప్రజలు మమ్మల్నీ బాగా ఆదరిస్తున్నారని తెలిపారు. 2వ బ్రాంచ్ ఒంగోలులో రవి ప్రియా మాల్‌లో రవి శంకర్ దంపతుల చేతుల మీదగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా వద్ద అన్ని రకాల పార్టీ వేర్, హ్యాండ్ వర్క్ ఫ్యాబ్రిక్, సరికొత్త మోడల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. పట్టణ ప్రజలు రోజ్ ఫ్యాషన్ స్టూడియోను విజిట్ మమ్మల్నీ అందించాలని కోరారు.

## సీఎం పర్యటన వాయిదా

సూర్యప్రతినిధి, ఒంగోలు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 7వ తేది పశ్చిమ ప్రకాశం జిల్లా పర్యటన అనివార్య కారణాలతో వాయిదా పడింది. దోర్నాల సమీపంలో జరుగుతున్న వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వస్తున్నాడని సీఎంవో నుంచి సమాచారం రావడంతో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు,ఎమ్మెల్యేలు, ఇతర ఆయా శాఖల అధికారులు సీఎం పర్యటన ఏర్పాట్ల దృష్ట్యా హుటాహుటీనా శనివారం దోర్నాల మండలంలోని గంటవారిపల్లి, ప్రాజెక్టు టన్నెల్ ప్రదేశాలను సందర్శించారు. సీఎం పర్యటన సందర్భంగా శిలాపలకం ఎక్కడ ఏర్పాటు చేయాలి, సభ తదితర ఏర్పాట్ల పై ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డిలు అధికారులతో చర్చించారు. అయితే, సాయంత్రానికి సీఎం పర్యటన వాయిదా పడినట్లు సీఎంవో నుంచి సమాచారం రావడంతో ఏర్పాట్లను తాత్కాలికంగా నిలిపివేశారు.

# రైతుల సంక్షేమం, ప్రజారోగ్యమే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యం

◆ **బిజెపి నేత డాక్టర్ ఏలూరి**



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమం, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎనలేని క ృషి చేస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం విజయవాడలో జరిగిన బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన సహజ , సేంద్రీయ వ్యవసాయంపై చర్చా కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ నానాటికీ వ్యవసాయ రంగంలో కృత్రిమ ఎరువులు, రసాయనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భూమిలో సారం తగ్గిపోతోందని, దీనివలన ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సేంద్రీయ (ఆర్గానిక్) వ్యవసాయం కాలానికి అనుగుణమైన అవసరమని, ఇది రైతులకు మంచి ఆదాయం, వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తుందని అన్నారు. రైతులు ప్రకృతి హితమైన పద్ధతులు అవలంబించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక విధానాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం, ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పంట నష్టాలకు భరోసా, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ వంటి పథకాలతో సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం వంటి నిర?యాలతో రైతులకు బాసటగా నిలుస్తుందని అన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం భూమి సారాన్ని కాపాడడమే కాకుండా నీటి వినియోగాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను నిలుపుతుందని చెప్పారు. రైతులు తక్కువ ఖర్చుతో దీర్ఘకాలిక లాభాలు పొందేందుకు సేంద్రీయ సాగు దోహదపడుతుందని, భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ దీనికి మద్దతు ఇవ్వాలని డాక్టర్ రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.




## ఉగ్ర ప్రమాణ స్వీకారోత్సవంలో యువనేత మన్నేపల్లి కార్తీక్

సియస్‌పురం, మేజర్‌న్యూస్: శనివారం ఒంగోలు జివియస్ కన్వెన్షన్ హాలు నందు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడుగా కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణస్వీకారం సందర్భంగా సియస్‌పురం పంచాయతీ వార్డు మెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పలువురు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేస్నుత్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని కలసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్, జిహెచ్ నాయుడు, బత్తుల పూర్ణ, యస్‌యస్ వాసు, పలువురు అభిమానులు ఉన్నారు.



## మహిళలందరికీ ఆదర్శం సావిత్రిబాయి పూలే

కొమరోలు, మేజర్‌న్యూస్: మహిళలందరికీ ఆదర్శనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ శనివారం నాడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలియజేశారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొమరోలు నందు భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త ,మహనీయ సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె. రాజశేఖర్ మాట్లాడుతూ జాతి నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ఉందని, బాలికల విద్య, మహిళల విద్య కోసం,వారి అభ్యున్నతి కోసం సావిత్రిబాయి పూలే విశేష క ృషి చేశారని అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ విద్యలో ముందు అడుగు వేసి భారతదేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆమె గొప్పతనాన్ని కీర్తించారు.పాఠశాలలో పనిచేయుచున్న మహిళా ఉపాధ్యాయులు టి. విజయనిర్మల, కె.సునీతలను దుశ్శాలవలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రకు పువ్వాడి అభినందనల పుష్పగుచ్ఛం



పామూరు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అభినందనల పుష్పగుచ్ఛం అందించారు. శనివారం సాయంత్రం ఒంగోలులోని ఎస్‌జీవీఎస్ కన్వెన్షన్ హాల్ వేదికలో జరిగిన కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని ఉగ్ర నరసింహారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న ఉగ్ర నరసింహారెడ్డి రానున్న రోజుల్లో మరింత ఉన్నత రాజకీయ బాధ్యతలు అధిరోహించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి క్లస్టర్ ఇంచార్జి గుంటుపల్లి శ్రీనివాసులు, టిడిపి మండల నాయకులు ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల నాయకుడు పువ్వాడి రామారావు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచి వైసిపి పార్టీ పటిష్టానికి చర్యలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: శని వారం ఉదయం గిద్దలూరు లోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల విస్త ృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపిలు వేగినాటి ఓసుర రెడ్డి ,కడప వంశీధర్ రెడ్డి ,జెడ్పీ టీసీలు పగడాల శ్రీరంగం ,బండ్లమూడి వెంకట రాజ య్య ,సారె వెంకట నాయు డు , మండల కన్వీనర్లు యేలం మురళి కృష్ణ ,బత్తెం ఓబుల్ రావ్ ,ఏరువ రంగా రెడ్డి ,మేరిగ రవి కుమార్ ,గొంగటి చెన్న రెడ్డి ,మానం బలి రెడ్డి ,ఆవుల శ్రీధర్ రెడ్డి , నాయకులు బొర్రా కృష్ణ రెడ్డి ,భూమా నరసింహ రెడ్డి ,బారెడ్డి వేంకటేశ్వర రెడ్డి ,ఎదురు శ్రీనివాస రెడ్డి ,పులి రామకృష్ణ రెడ్డి ,దప్పిలీ వెంకట రామి రెడ్డి (చిట్టి),చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,మల్లెల చంద్రశేఖర్ రెడ్డి ,చెదుళ్ళ రమణ రెడ్డి ,పెరుమారెడ్డి ఈశ్వర్ రెడ్డి ,ఎంపీ టీసీ ఆరే ఆనంద్ ,కర్ర శివకోటి రెడ్డి, బండి శ్రీహరి పాల్గొన్నారు. ఇంచార్జ్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణ క్రమంలో భాగంగా త్వరితగతిన గ్రామ,మండల స్థాయిలలో కమిటీలు వేసి పార్టీ ని మరింత బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. రానున్న రోజు ల్లో ఇంచార్జ్ ప్రతి ఒక్క గ్రామ పంచాయతిని సందర్శించి పార్టీ కార్య కర్తలతో సమావేశమై పార్టీ బలోపేతానికి మరిన్ని సూచనలు చేయనున్నారు. పార్టీ లో కష్టపడే ప్రతి ఒక్క నాయకునికి,కార్యకర్తకు పార్టీ లో సముచిత స్థానం కల్పించుటే ప్రధాన కర్త వ్యం అని తెలి య టపరిచారు. రానున్న జగనన్న ప్రభుత్వంలో తప్పకుండా పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే కార్యక్రమాలు జరుగును అని తెలియపరిచారు.

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



సిఎస్ పురం,మేజర్ న్యూస్: రాష్ట్రప్రభుత్వం రాజముద్రతో ముద్రిం చిన పట్టాదారు పాసు పుస్తకాలు శనివారం మండ లంలోని బోడావుల దిన్నె రెవెన్యూ గ్రామంలో రైతులకు తహశీల్దార్ కె.వి.ప్రసాద్,మండల టిడిపి నాయకులు పంపిణీ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత భూములు కలిగిన ప్రతిరైతుకు న్యాయం జరిగేలా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి రీసర్వే జరిగిన భూములను పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ రాజముద్ర వేసి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నట్లు రైతుసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు నాయకులు అన్నారు. ఈకార్యక్ర మంలో తహశీల్దార్ కె.వి.ప్రసాద్,సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి,టిడిపి నాయకులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి. మాలకొండయ్య,గోదాసు జయరాములు, మన్నే పల్లి శ్రీనివాసులు, బత్తులవెంకటాద్రి, దాసరిమ ల్లికార్జున,కె.యేసురత్నం,నన్నసాని మహాలక్ష్మ య్య,అన్నెబొయిన తిరపతయ్య, వి.ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## బస్సు షెల్టర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బస్సు షెల్టర్ మరియు గ్రామపంచాయతీ బిల్డింగ్ స్థలానికి సంబంధించిన సర్వే కార్యక్రమంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ, "ప్రజల సౌకర్యం కోసం రూపొందిస్తున్న ఈ నిర్మాణాలు గ్రామ అభివృద్ధికి మైలురాయి అవుతాయి. గ్రామంలోని విద్యుత్, రోడ్లు, సౌకర్యాల సమగ్ర అభివృద్ధిని ఖచ్చితంగా చూసుకుంటాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈపురుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరు, సీనియర్ నాయకుడు గుదంటి చంద్రమౌళి, సర్వేయర్ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారం సూర్య దినపత్రికతోనే






నగరం, మేజర్ న్యూస్: ప్రజల సమస్యలను నేటి దినపత్రిక సూర్య అధికారుల దృష్టికి తెచ్చి సత్వరమే పరిష్కరిస్తోందని పలువురు అభిప్రాయ పడ్డారు. శనివారం మండల కేంద్రమైన నగరంలో నేటి దినపత్రిక సూర్య 2026వ సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వారిలో ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు, ఎస్‌విఆర్‌ఎం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సిఐ మార్టూరి శ్రీరాంప్రసాద్, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం. రత్నకుమారి, ఆయుర్వేద వైద్యాధికారి టి. మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్‌చైర్మన్‌గా బ్రహ్మం చౌదరి ప్రమాణ స్వీకారోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న పెద్ద ఆరవీడు బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి తాడేపల్లిలో ఎస్ఎస్ఎన్. ఫంక్షన్ హాల్ నందు ఆంధ్ర ప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయుచున్న నాదెళ్ళ. బ్రహ్మం చౌదరిని పెద్దారవీడు మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు బొచ్చు కోటిరెడ్డి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్త నుండి చైర్మన్ స్థాయి నేత బ్రహ్మం చౌదరి అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## తహసీల్దార్ అశోక్ రెడ్డికి ఘన సన్మానం



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: దోర్నాల తాసిల్దార్ సిహెచ్.అశోక్ రెడ్డిని శాలు వలతో గిఫ్టుతో శనివారం ఘనంగా సన్మా నించి. నూతన సంవత్సరశుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా పార్టీ ఉపా ధ్యక్షులు ఏరువా.మల్లికార్జున రెడ్డి. సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి, వల్లభనేని కాశయ్య (లాయర్), జనసేన మండల పార్టీ అధ్యక్షులు కేతి. వెంకట మోహన మురళి, మైనార్టీ నాయకులు. ఎస్.కె. మంజూరు, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్ గుండా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్ఐ వెలుదండ్ల నాగేశ్వరరావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# అట్టహాసం.. ప్రమాణ స్వీకారోత్సవం

**మొదటి పేజీ తరువాయి** ఆలోచిస్తారన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా మార్కాపురం జిల్లా ఏర్పాటు, కందుకూరు, అద్దంకిని తీసుకొచ్చి ప్రకాశం జిల్లాలో కలపడంతో పాటు దీనివల్ల రామయపట్నం పోర్టు ప్రకాశం జిల్లాలో కలిసి ఉండవల్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. 10 లక్షల కోట్ల అప్పులు చేసి ఉన్నప్పటికీ కూడా ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం 2 పథకం, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలు ఇచ్చామన్నారు. సమర్ధ నాయకత్వం అనుభవంతో ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ సంక్షేమాన్నిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. పాత పెండింగ్ బిల్స్ అన్ని కూడా ప్రభుత్వం మంజూరు చేస్తోంది అన్నారు. కాకుంటే మన అందరం కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకుపోయి, ఏప్రిల్‌లో జరగబోయే పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో గెలిచేందుకు కృషి చేయాలని మంత్రి పిలిపునిచ్చారు. జిల్లా పరిషత్తులో కొంతమంది వెలుగొండ చేశామని అనడం సిగ్గు చేటన్నారు. ముఖ్యమంత్రి 18 గంటల పైగా కష్టపడుతున్నారని, రాష్ట్రంలో భారత దేశంలోని 25 శాతం పెట్టుబడులు ఒక ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేయంటే ముఖ్యమంత్రి ఎంత కష్ట పడుతున్నారో అర్థం చేసుకోవచ్చునన్నారు. మన తర్వాతే ఒరిస్సా, మహారాష్ట్ర వచ్చిందంటే ఒకటిన్నర సంవత్సరం కాలంలోనే పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించి పెట్టుబడును తీసుకొస్తున్నారు.




ఒంగోలు పార్లమెంటు కమిటీ అధ్యక్షులుగా ప్రమాణం చేసిన డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ చిత్తశుద్ధితో పార్టీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తాన న్నారు. నాయకులుగా మనం అందరం మాట్లాడుకొని మనం తిరిగి 2029లో అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కూడా పనిచేయాలని చెప్పారు. ముఖ్యంగా నాతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన పార్లమెంట్ కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెబుతూ శు భాకాంక్షలు తెలియజేస్తూ సోదరులందరికీ నా మనవి ఏమంటే అధ్యక్షుడు కాబట్టి మాకు బాధ్యత లేదు అనుకోవద్దన్నారు. గత ఎన్నికల్లో ఏవైతే రెండు సీట్లు మిస్ అయ్యాయో వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్‌లో ఆ రెండు కూడా తిరిగి సాధించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తగా కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ నిజాయితీగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి పనులను గ్రామస్థాయికి తీసుకెళ్లా ల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలందరికీ వివరించాలని కోరారు. మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆదరణ ఎన్ని జన్మలెత్తినా మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణరెడ్డి, ముత్తుమల అశోక్‌రెడ్డి, ఎంఎం కొండయ్య, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, మారిటైం బోర్డు ఛైర్మెన్ దామచర్ల సత్య, టూరిజం ఛైర్మెన్ నూకసాని బాలాజీ, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ సీతారామయ్య, డిసిఎంఎస్ ఛైర్మన్ ఖాజావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్, నూకసానికి ఎస్‌బిఐ అధికారుల శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వి.శ్రీనివాసరావు, రిటైర్డ్ ఆఫీసర్ కె. జానకి రామయ్య మర్యాదపూర్వకంగా కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి డైరీని అందజేశారు. అదే విధంగా ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీను ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియ జేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. 2026 సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.




## శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ గోదాదేవికి సారె సమర్పణ

### విశేష అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మ, రంగనాథస్వామి

### అమ్మవారికి సారె, వడి బియ్యం సమర్పించిన శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ధనుర్మాసం తిరు నక్షత్రం సందర్భంగా శనివారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన శ్రీ గోదా దేవి అమ్మవారికి సారే సమర్పణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి నేతృత్వంలో జరిగిన సారే, వడి బియ్యం సమర్పణ పండుగలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిద్దా రాఘవరావు శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు క్షేత్రంలో వేంచేసివున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి అమ్మవారి నగరోత్సవం శోభాయమానంగా



జరిగింది. చీమకుర్తి రహదారి నుంచి క్షేత్రం వరకు నగర ఉత్సవం సాగింది. ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు దంపతులు, శిద్దా వెంకట ప్రసాద్ దంపతులు శిద్దా సురేష్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా పుష్పాలత, శిద్దా జయభారతి, కొలిపర్తి వెంకట సుందరం, వడ్డీ కాసులు, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ, పల్లపోతు పద్మ, అరుణ, ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు, ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు శ్రీమాన్ వెంకట హరి కుమారా చార్యులు, సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.





## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### గిద్దలూరు తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల ప్రజాదర్బార్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల ప్రజావేదిక 'ప్రజాదర్బార్' అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను అర్జీలుగా అందజేశారు. నివాస స్థలాలు, పక్కా గృహాలు దివ్యాంగ పెన్షన్లు, సామాజిక పెన్షన్లు పొలాలకు విద్యుత్ సమస్యలు, గ్రామాల్లోని సమస్యల పై అర్జీలు ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రజ లకు ఎటువంటి సమస్య ఉన్న ప్రజాదర్బార్‌లో తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజ లకు జవాబుదారీతనంగా ఉంటామని తెలియజేశారు.



# స్త్రీల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి సావిత్రిబాయి పూలే: ఎంపిపి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:భారతదేశంలో స్త్రీల విద్య హక్కులు, ఆత్మగౌరవ కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలు,గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే చిరస్వనియురాలని భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు అన్నారు.శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ ఒకనాడు చదువు అంటే కేవలం పురుషులకే పరిమితం అనుకునే రోజుల్లో మహిళల కోసం పాఠశాలలు తెరిచి అక్షర ఆయుధాన్ని అందించిన ధీశాలి ఆమె అని కొనియాడారు.పూణేలో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు ఆమె స్వయంగా రోగులకు సేవలు అందించి, వ్యాధి సోకిన బాలుడిని భుజాన మో సుకుంటూ ఆసుపత్రికి చేర్చిన క్రమంలో ఆమెకు కూడా ఆ వ్యాధి సోకి మరణించారని,ఆవిడ జీవితం త్యాగానికి మారుపేరని అన్నారు.ఆమె జయంతిని పురస్కరించుకుని మనం పొందుతున్న విద్యా ఫలాలు స్మరించుకోవడం మన బాధ్యతని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.వెంకటరమణ,కార్యాలయ ఏవో సిహెచ్.జలజ,పంచాయతీరాజ్ ఏఈ సేతు రామచంద్రరావు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నగంజాం, మేజర్న్యూస్: చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక క్యాలెండర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు ,సంయుక్తంగా ఆవిష్కరించారు. క్యాలెండర్ బాగుందని ప్రశంశించారు. జనవిజ్ఞాన వేదిక చేస్తున్న చైతన్యవంతమైన కార్యక్రమాలను ఈ సందర్భంగా అభినందించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో చినగంజాం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ నరసింహారావు, సిహెచ్ సుబ్బారావు, యుటిఎఫ్ నాయకులు పాపారావు, ప్రసాదు మరియు పాఠశాల సిబ్బంది కుమార్, గంట అంకమ్మ, కోటిరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎరువుల డిపో ప్రారంభం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు గ్రామములోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్ లలో ఎరువుల డిపో ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తోనిగుంట్ల సాయిబాబా శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం గం 10-00 లకు జిల్లా సహకార మార్కెట్ కమిటీ(జీడీసీఎంఎస్)ఆధ్వర్యంలో ప్రభుత్వ ధరలతో రైతులకు ఎరువులపంపిణీ డిపో ప్రారంభోత్సవం జరుగుచున్నదన్నారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్నారన్నారు. కావున తెలుగుదేశం మరియు కూటమి నాయకులు, మండల పరిధిలోని రైతులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## సూర్యలంక బీచ్‌ను అంతర్జాతీయ పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులను లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ నేడు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఈ బీచ్ ఫ్రంట్ అభివృద్ధి కోసం ఎంపీ గారు ప్రత్యేక చొరవతో రూ. 97.52 కోట్ల నిధులను మంజూరు చేయించిన సంగతి తెలిసిందే. బీచ్ వెంబడి పర్యాటకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సుందరీకరణ పనులు మరియు మౌలిక వసతుల కల్పనపై ఆయన అధికారులకు కీలక సూచనలు చేశారు.

## సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్న్యూస్: అద్దంకి మండలం బొమ్మనంపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. తదనంతరం ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి. శ్రీని వాసమూర్తి మాట్లాడుతూ మనువాద భావజాలంతో నిండిన ఆనాటి సమాజంలో భర్త మహాత్మా జ్యోతిరావు పూలే మార్గదర్శకత్వంలో చదువుకు దూరమైన వర్గాలకు, మహిళలకు పాఠశాలలు స్థాపించి చదువుచెప్పడమే కాకుండా సమాజంలో మార్పు కోసం పోరాటం చేసిన మహనీయురాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు షేక్ హజ్రత్ అలీ, దామా నాగేశ్వంరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పొత్తూరి వెంకట్రావు, కె.సుబ్బారావు, కె.ఎన్.జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కోన రఘుపతికి శుభాకాంక్షలు వెల్లువ



బాపట్ల, మేజర్న్యూస్: మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ వైయస్సార్సీపి పార్టీ ఎమ్మెల్యే కోన రఘుపతి కి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి నాయకులు. నూతన సంవత్సరం ఒకటో తేదీన కోన రఘుపతి టూర్ లో ఉండి, ఈరోజు నియోజకవర్గానికి రావడంతో బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ను తెలియజేశారు. 2026వ సంవత్సరం వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేయాల్సినదిగా నాయకులకు మాజీ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి సూచించారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలకు వైయస్సార్సీపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ శాసనసభ్యులను అభినందించిన వారిలో వైఎస్ ఆర్సిపి బాపట్ల మండలం అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి చే జిల్లా నారాయణరెడ్డి, మచ్చ శ్రీనివాస్ రెడ్డి, కే శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి



చీరాల, మేజర్న్యూస్: చీరాల పట్టణం గడియార స్తంభం వద్ద సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా చిత్రపటానికి శాసన సభ్యులుమద్దులూరి మాల కొండయ్య పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా విద్య ద్వారా సమాజంలో సమానత్వం సాధ్య మని చాటి చెప్పిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని పేర్కొన్నారు. మహిళలకు విద్యనే విముక్తి మార్గమని విశ్వసించి, అప్పటి సామా జిక అణచివేతలను ఎదుర్కొంటూ ఆమె చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తోం దన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బ య్య, పట్టణ మహి ళా అధ్యక్షురాలు దర్శి నాగేం ద్రమణి, పట్టణ అధ్యక్షుడు వెంకట సురేష్, తేలప్రోలు నాగేశ్వరరావు, మధుబాబు రామిరెడ్డి, కౌన్సిలర్ సత్యానందం, కౌన్సిలర్లు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం మండలం సముద్ర తీర ప్రాంతం పేరలి లో గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహం సముద్రంలో నుంచి ఒడ్డుకు కొట్టుకొచ్చిందని ఎస్ ఐ రవీంద్ర తెలిపారు.మృతుడుకు 35 సంవత్సరాలు ఉంటాయన్నారు.తెలుపు రంగు హాఫ్ హాండ్ చొక్కా ,నలుపు రంగు ప్యాంటు బెల్ట్ ధరించి ఉన్నాడన్నారు.మృతుడిని ఎవరైనా గుర్తుపడితే కర్లపాలెం పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ రవీంద్ర తెలియజేశారు .



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కొల్లూరు, మేజర్న్యూస్: బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని కొల్లూరు 4 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించినట్లు సూపర్వైజర్ సిహెచ్ రజిని తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగటం వలన శారీరకంగా మానసికంగా ఎదుగుదల ఉండదన్నారు.చట్ట ప్రకారం బాల్య వివాహం చేయటం నేరమని, చేసుకున్నవారు దానికి సహకరించిన వారు శిక్ష అర్హులు అవుతారన్నారు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అన్నారు.ఆడపిల్లల్ని చదివించటం వలన భవిష్యత్తులో తన కాళ్ళ మీద వారు నిలబడతారన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ముందు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రత్నకుమారి, మాధవి,మాలతి, ఏఎన్ఎం పద్మిని, ఎమ్ ఎల్ హెచ్ పి జ్యోతి, ఆశ కార్యకర్త ధనమని, ఎం సుజాత, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## న్యాయస్థానం ఆవరణలో ఉచిత వైద్యశిబిరం

అద్దంకి, మేజర్న్యూస్: అద్దంకి కోర్టు భవనముల సముదాయం వద్ద శనివారం ఉచిత వైద్యశిబిరం జరిగింది.బార్అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షిదారుల భవనం వద్ద నిర్వహించిన ఈ శిబిరాన్ని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగవెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దైనందిన జీవితంలో హడావిడిగా ఉండే వారు ఏడాది కొక పర్యాయం వైద్యపరీక్షలు చేయించుకోవటం మంచిదన్నారు. కంటి, పంటి, సాధారణ వైద్యవిభాగాల ద్వారా కోర్టు సిబ్బంది వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కక్షిదారుల భవనం వెలుపల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జే. శ్రీసిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. అఖిల, బార్అసోసియేషస్ అధ్యక్షులు వై. శ్రీనివాసరావు, ఏపీపీ వి. వీరనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగి సర్వీస్‌లో పాక్షిక ఉపసంహారణ



భట్టిప్రోలు, మేజర్న్యూస్: సిపిఎస్(చందాదారుల పెన్షన్ పథకం) ఎన్పీఎస్(జాతీయ పెన్షన్ పథకం)చందాదారులు ఇక రిటైరయ్యేలోపు అంటే 60 ఏళ్ల లోపు లేదా సూపర్యాన్యుయేషన్ లోపు నాలుగు విడతల వరకు తమ సిపిఎస్,ఎన్పీఎస్ ఖాతా నుంచి సొమ్ము వెనక్కి తీసుకోవచ్చునని ఏపీ సిపిఎస్సిఏ జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకోసం ఒక పాక్షిక ఉపసంహరణకు మరో పాక్షిక ఉపసంహరణకు మధ్య కనీసం నాలుగేళ్ల వ్యవధి ఉండాలని,ఇంతకు ముందు ఇది మూడేళ్లుగా ఉండేది అని మురళీమోహన్ తెలిపారు.స్వీయ ధ్రువీకరణ పత్రం జత చేయాలని అన్నారు.



## రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ శనివారం పరిశీలించారు. రైల్వే ఉన్నతాధికారులతో కలిసి స్టేషన్ ప్రాంగణమంతా కలియతిరిగిన ఆయన, నిర్మాణ పనుల నాణ్యతను , పురోగతిని అడిగి తెలుసుకున్నారు.అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జరుగుతున్న ఈ పనుల ద్వారా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఎంపీ పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో రైల్వే అధికారులు, తెలుగు దేశం పార్టీ నాయకులు పఠాన్ రాజేష్, రామ్మోహన్, సాదు నాగేశ్వరావు, నక్క ప్రకాష్ రావు, నర్రా కొండలు, బోగిరి రామారావు, బోగిరి పృధ్వీ రాజ్, కర్నేటి ఏడుకొండలు, గవిని దుర్గ ప్రసాద్, బడుగు పృధ్వీ రాజ్, ప్రకాష్ దయ, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి

చీరాల, మేజర్‌న్యూస్: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బాలికల కోసం పాఠశాల స్థాపించి అక్షరాలు నేర్పిన సామాజిక విప్లవకారిణి సావిత్రీ బాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ చీరాల నియోజకవర్గం ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద ఘన నివాళులు అర్పించారు.కాటి మార్క్, గొర్రెపాటి రవి కుమార్, యస్ఎన్ భగత్ సింగ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే 52 పాఠశాలలు స్థాపించి సామాజిక అసమానతలను ఎదుర్కొని, పిల్లలకు వైద్య శిబిరాలు నిర్వహించారనిగుర్తుచేశారు. కుంచాల పుల్లయ్య, చీమకుర్తి వంశీ కృష్ణ, మస్తాన్ రావు, పఠాన్ కలాం, మహేంద్ర, జితేంద్ర, అర్జు న రావు, దానియేలు, సైమన్ మోజెస్, ఆదాం, వందనం, ఎలిశా, సుధా కర్, అనిల్, రామయ్య, లూకయ్య, గీత, దుర్గమ్మ, చిరంజీవి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాలలో ఆధార్ క్యాంపులు



రేపల్లె, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ పరిధిలోని పాఠశాలలు కళాశాలలో ఈ నెల అయిదో తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు ఆధార్ క్యాంపు లు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని 15 17 లోపు వయసున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్





రేపల్లె, మేజర్‌న్యూస్: కోర్టులో వివిధ కేసుల్లో రాజీ పడడానికి సిద్ధంగా ఉన్న వారిని జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా వారితో మాట్లాడాలని మండల న్యాయవాదికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ న్యాయ మూర్తి ఎస్.పి.డి. వెన్నెల కోరారు. శనివారం న్యాయస్థానాల సముదాయంలో పోలీసులతో సమావేశం నిర్వహించి లోక్ అదాలత్ లో పరిష్కారం చేయవలసిన కేసుల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో రేపల్లె పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,చెరుకుపల్లి ఎస్ ఐ అనిల్, కోర్టు కానిస్టేబుల్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గరికపాటి వెంకట గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ స్పాట్‌లోనే 50 శాతం ప్రమాదాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: గుర్తించిన బ్లాక్ స్పాట్‌లను సరిచెయ్యడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరంధామ రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా రవాణా శాఖ కార్యాలయం నందు శనివారం రోడ్డు ఇంజినీరింగ్ అధికారులు, పోలీస్ శాఖల లతో పరంధామరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో 50 శాతం గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద జరుగుతున్నాయని బ్లాక్ స్పాట్లను సరిచెయ్యడం లో ఇంజనీరింగ్ శాఖలు సహకరించాలని కోరారు. బ్లాక్ స్పాట్ల ను సరిచెయ్యడంతో పాటు వాహనాల వేగాన్ని నియంత్రించడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. సమావేశం అనంతరం రవాణా శాఖ అధికారులు, రోడ్డు ఇంజనీరింగ్ అధికారులు మరియు పోలీస్ అధికారులు కలిసి బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు డి. బి. వి. రంగా రావు , ఎన్.ప్రసన్న కుమారి, ఆర్ అండ్ బి జిల్లా ఇంజనీరింగ్ ఆఫీసర్ ఎం.నళిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వసంత కుమార్,వెదుళ్లపల్లి ఎస్. ఐ. పి. భాగ్య రాజు, డి.టి.ఆర్.బి ఎ.ఎస్.ఐ. కె. వివేక్ కుమార్ ఎన్.హెచ్ 216 రెసిడెంట్ ఇంజనీర్ సౌరభ్ సింగ్, ఎన్. హెచ్. 16 రూట్ మేనేజర్ రాకేష్ గౌడ్, మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ. నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# 14వ సచివాలయం పరిధిలో పర్యటించిన కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో శనివారం మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి 14 వ సచివాలయ పరిధిలో విస్తృత స్థాయి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిం చారు.ఈ సం దర్భంగా కమిషనర్ శీలం వారి పాలెం, భీమా వారి పాలెం, బాపట్ల వారి వీధి, రాజశేఖరరావు పేట మరియు సూర్యలంక రోడ్ ప్రధాన రోడ్డు ప్రాంతాలను సిబ్బంది తో కలిసి సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా కమి షనర్ సదరు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలతో నేరుగా మాట్లాడుతూ పురపాలక సంఘం ద్వారా ప్రతిరోజూ అందించబడుతున్న పారిశుధ్య సేవలు, చెత్త సేకరణ విధానం, డ్రైనేజీ నిర్వహణ, తాగునీటి సరఫరా స్థితిగతులు తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా అడిగి తెలుసుకు న్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి, వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు



స్పష్టమైన సూచనలు చేశారు.పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్న కమిషనర్ గారు, ఖాళీగా ఉన్న స్థలాలలో అధికంగా పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలు, చెత్త కారణంగా దోమల ఉత్పత్తి పెరిగి, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల అలాంటి ఖాళీ స్థలాలను గుర్తించి, భారీగా పెరిగిన మొక్కలను తొలగించి, పూర్తిగా శు భ్రపరిచే చర్యలను యుద్ధప్రాతిపదికన చేప ట్టాలని పారిశుధ్య విభాగం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.సదరు యజమానులకు తక్షణమే నోటీసు లు జారీచేసి నిర్దిష్ట సమయ ములో వారి ఖాళీ స్థలములను బాగు చేయని యెడల తదు పరి తీసుకొనే ప్రాసిక్యూషన్ చర్యలకు బాధ్యుల వ్వగలరని తెలిపారు.అలాగే, రోజువారీ చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరిగేలా పర్యవేక్షణ పెంచాలని, డ్రైనేజీల్లో మట్టి, చెత్త పేరుకు పోకుండా తరచూ శుభ్రపరిచే పనులు చేపట్టా లని తెలిపారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటన నందు డి.ఈ యస్.యస్.ఆర్.కృష్ణా రెడ్డి,పట్టణ ప్రణాళిక అధికారి యస్.మల్లిఖార్జున రావు,రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు జి.శివరామ కృష్ణ,షేక్ ఇమామ్,శానిటరీ ఇన్స్పెక్టర్ లు సయ్యద్ నజీర్,సి.హెచ్.కరుణా పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు పూలే



బాపట్ల మేజర్‌న్యూస్: భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయు రాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బాపట్ల ఎంపీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ పాల్గొని, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో స్త్రీ విద్యకు, మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే వేసిన పునాది ఎంతో బలమైనదని కొనియాడారు. అంటరానితనం, లింగ వివక్ష వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పఠాన్ రాజేష్, రామ్మోహన్, సాదు నాగేశ్వరావు, నక్క ప్రకాష్ రావు, నర్రా కొండలు, బోగిరి రామారావు, బోగిరి పృథ్వీ రాజ్, కర్నేటి ఏడుకొండలు, గవిని దుర్గ ప్రసాద్, బడుగు పృథ్వీ రాజ్, ప్రకాష్ దయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై గెస్ట్ లెక్చర్



వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల లో యం.బి.ఎ విభాగ విద్యార్థులకు కమ్యూనికేషన్ నైపుణ్యాల అవసరం అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృ ష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు.కళాశాలలోని యం.బి.ఎ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యస్.కె. కాలేషావలి ఉప న్యాసం ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దావ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యం.బి.ఎ విద్యార్థులకు కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాధాన్యతను వివరించారు. కమ్యూ నికేషన్ నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే ఉద్యోగ ఇంటర్వ్యూలలో విజయవంతంగా ఎలా నిలవవచ్చో, ఇంటర్వ్యూలలో విఫలమయ్యే కార ణాలు ఏమిటి, వాటిని అధిగమించడంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఎలా దోహదపడతా యో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో యం.బి.ఎ విభాగాధిపతి దావ ఆర్. ఇమ్మానియేల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో పనుల జాప్యంపై ఎంపి ఆగ్రహం



చీరాల మేజర్ న్యూస్ చీరాల రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పను లకు ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ శని వారం పరిశీలించారు.ఈ పరిశీలనలో పరిసరాలు శుభ్రంగా లేక పోవడంతో అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేషన్ ఆవరణలోని ఫ్లోరింగ్ సరి చేయాలనీ,పెండింగ్‌లో ఉన్న వెయిటింగ్ రూమ్‌లను పూర్తి చేయాలని, చైల్డ్ ఫీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, లేడీస్ వెయిటింగ్ రూమ్ పనులు వెంటనే పూర్తిచేయాలని అధికా రులను ఆదేశించారు. అభివృద్ధి పనులు సక్రమ ంగా జరగకపోతే ప్రతినెలా స్వయంగా ఇన్స్పెక్షన్ చేస్తానని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బాపట్ల పర్చూరు, అద్దంకి మీదుగా మార్కాపురం వరకు కొత్త రైలు మార్గం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్ గాడ్కారి కి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. బాపట్ల జిల్లాలోని వేమూరు నియోజకవర్గంలో ఐదు ఆర్‌ఓబీలు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే అమృత్ భారత్ పథకం కింద చీరాల సహ బాపట్ల పార్లమెంట్ పరిధిలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.6,600 కోట్ల నిధులతో పనులు కొనసాగుతున్నాయని, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి వేగంగా సాగుతోందని ఎంపీ తెలిపారు.



## పిహెచ్‌డి అవార్డు పొందిన కర్రా పృథ్వీ

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని బెల్లంవారిపాలెం గ్రామానికి చెందిన కర్రా పృథ్వీ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి అవార్డు పొందారు. "హిందీ ఔర్ తెలుగు సినిమా మే చిత్రిత్ సమకాలిన్ జీవన్" అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈయన పిహెచ్‌డి అవార్డు అందుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీ శాఖ ప్రొఫెసర్ నల్లా సత్యనారాయణ పర్యవేక్షణలో పరిశోధన గావించారు. పృథ్వీ విద్యావృత్తి ప్రస్థానంలో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటూ పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు అభినందించారు.



## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం వేటపాలెం గర్ల్స్ హైస్కూ ల్లో ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయిని దేవరకొండ సరోజిని ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతి

కర్లపాలెం, మేజర్ న్యూస్.ఆడపిల్లల చదువు కోసం సావిత్రిబాయి పూలే విశేష కృషి చేశా రని యాజలి హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు సుగుణమణి అన్నారు. యాజలి హైస్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

వేటపాలెం,మేజర్‌న్యూస్: రాష్ట్ర రైతుల భూ హక్కులకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ మరో కీలక అడుగు వేసింది. ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం శనివారం వేటపాలెంలో ప్రారంభమైంది.వేటపాలెం మండలం పందిళ్ళపల్లి పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రైతులు, భూయజమానులకు నూతన పాసు పుస్తకాలను అందజేశారుగత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన పాసుపుస్తకాల్లో చోటుచేసుకున్న అనేక తప్పిదాలను సవరించి, ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ గుర్తులు కలిగిన నూతన పాసుపుస్తకాలను రైతులకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా భూసర్వే నిర్వహించి, వెబ్ ల్యాండ్‌లో నమోదైన వివరాలకు అనుగుణంగా మొత్తం 21.86 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలను ముద్రించినట్లు వెల్లడించారు. రైతులకు ఇబ్బందిగా మారిన భూ హక్కుల చట్టం నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించి, భూమిపై హక్కును భరోసాతో నిలబెట్టేలా ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేస్తున్నం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాసిక వీరభద్రయ్య, పందిళ్ళపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలచంద్ర, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షుడు రామాంజనేయులు, పందిళ్ళపల్లి పీఏసీఎస్ చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, వేటపాలెం టీడీపీ యువత అధ్యక్షుడు కొత్త నాగు, టీడీపీ సీనియర్ నాయకుడు గొల్లప్రోలు కృష్ణ, ఆర్డీవో చంద్రశేఖర్, వేటపాలెం ఎమ్మార్వో గీతారాణి, సెక్రటరీ మాలాద్రి, వీఆర్వో అమూల్యతో పాటు లబ్ధిదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గల్లంతైన మత్స్యకారుడి మృతదేహం లభ్యం

నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారుడు ప్రమాదవశాత్తు గల్లంతై మృతి చెందిన ఘటన జరిగింది.నిజాంపట్నం గ్రామానికి చెందిన పీత పానకాలు (49) శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఫిషింగ్ హార్బర్ నుంచి సముద్రంలో వేటకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న బోటులోని కింది భాగంలో ఉన్న ఫ్యానును పరిశీలించేందుకు హార్బర్ జెట్టీ సమీపంలోని కాలవలోకి దిగాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు.దీంతో మత్స్యకారులు, గజ ఈతగాళ్ల సహాయంతో విస్తృతంగా గాలింపు చేపట్టారు. శుక్రవారం నుంచి కొనసాగిన గాలింపు చర్యల అనంతరం శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో అతను మునిగిపోయిన ప్రదేశానికి సమీపంలోనే నీటిపై తేలియాడుతూ మృతదేహం లభ్యమైంది.మృతుడి భార్య పీత నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు తెలిపారు.



## 104 సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం తుమ్మలపల్లి లో ప్రతి నెల మొదటి శనివారం జరిగే 104 వైద్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. తుమ్మలపల్లి సచివాలయంను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న 104 సేవలను పరిశీలించారు. వృద్ధులు, గర్భిణీలకు 104 మంచి సేవలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. కార్యక్రమంలో వైద్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మోటూరు ప్రమాణస్వీకారం

భట్టిప్రోలుమేజర్ న్యూస్:గుంటూరు జిల్లా,తాడేపల్లి బైపాస్ వద్ద గల ఎస్.ఆర్. కన్వెన్షన్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కమ్మ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల పదవి ప్రమాణ బాధ్యత స్వీకరణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్‌గా నాదెండ్ల బ్రహ్మం చౌదరి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయగా,వేమూరు నియోజకవర్గం,భట్టిప్రోలు మండలం,వెల్లటూరు గ్రామానికి చెందినమోటూరు పుణ్య శ్రీనివాస కుమార్ (చినబాబు)డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులునక్కా ఆనంద బాబు డైరెక్టర్ గా ప్రమాణం చేసిన మోటూరు పుణ్య శ్రీనివాసరావుకుహృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే,కమ్మ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్‌కు నియమితులైన చైర్మన్‌మిగతా డైరెక్టర్లందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి సేవలు కమ్మ సమాజ సంక్షేమం, అభివృద్ధి దిశగా మరింత దోహదపడాలనిఆకాంక్షించారు. కమ్మ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా విద్య,ఉపాధి,ఆర్థిక సాధికారత రంగాల్లోకమ్మ సమాజానికి మరింత బలమైన మద్దతు అందుతుందని,ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలోనూతన చైర్మన్ మరియు డైరెక్టర్ల బృందం కీలక పాత్ర పోషిస్తుందనిఆనంద బాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ఉదయం వెల్లటూరు గ్రామదేవత కట్లమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించి న పుణ్య శ్రీనివాసరావు భారీ సంఖ్యలో, వాహనాలతో ర్యాలీగా ప్రమాణ స్వీకార స్థలానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో తరలి వెళ్లారు.





## సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న జడ్పీటిసి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం హార్బర్ లోని శనివారం జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా బోటు దగ్ధమైన స్థలాన్ని చేరుకుని పరిశీలిస్తున్న జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య హార్బర్ చేరుకుని జరిగిన సంఘుట వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు ప్రభుత్వం నుండి వచ్చే పరిహారం అందాల తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు ఈ సందర్భంగా బాధితులను పరామర్శించారు. ఆయన వెంట మత్స్య శాఖ జెడి శ్రీనివాస్ నాయక్, డిడి గాలి దేవుడు, ఫైబర్ బోట్ యూనియన్ ప్రెసిడెంట్ నాయుడు గోపి, బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు, సొసైటీ అధ్యక్షుడు నరేష్ యాదవ్ నాయకులు ఉన్నారు.



## పూలేతో మహిళా సాధికారత

కర్లపాలెం, మేజర్‌న్యూస్: సావిత్రిబాయి పూలే మహిళా సాధికారతకు పునాది వంటి వారని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను కర్లపాలెం మోడల్ ప్రైమరీ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ సావిత్రి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, భారతదేశంలో తొలి బాలిక పాఠశాలను స్థాపించిన ఘనత ఆమెది అన్నారు. అలనాటి సమాజంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడిన మహిళా మహారాణి సావిత్రి బాయి పూలే అన్నారు. కార్యక్రమంలో మహిళా ఉపా ధ్యాయులు కొమ్ము విమలమ్మ , డివిల్ ప్రసన్నలక్ష్మి, బి రాజేష్, దీన మనోజ్, శారద, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్ సజావుగా నిర్వహించేందుకు పనిచేయాలి

◆ జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్

సూర్య ప్రతినిధి బాపట్ల

ఏపీపీఎస్ ద్వారా నిర్వహించే శాఖపరమైన పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్లో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో పరీక్షల కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా శాఖా పరమైన పరీక్షలు - నవంబర్ 2025, నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షను వేటపాలెం మండలం, నాయన పల్లి గ్రామంలోని అయాన్ డిజిటల్ జోన్ సెంట్‌ఆన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలు ఈనెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు



మొత్తం 12 విభాగాలుగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరీక్షలు ఆబ్జెక్టివ్, కన్వెన్షనల్ రెండు రకాలుగా నిర్వహిస్తారని, ఆబ్జెక్టివ్ రకం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు,కన్వెన్షనల్ రకం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు జరుగుతాయని, ఆబ్జెక్టివ్ పరీక్షలకు 1474 మంది, కన్వెన్షనల్ పరీక్షకు 735 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.



## వైసిపి కండువా కప్పుకున్న టిడిపి బీసీ నేత ఉరిటి హరికృష్ణ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో బాపట్ల జిల్లా సాధకుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, వైయస్ఆర్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ బోడా(నాని), క్రిస్టియన్ మైనార్టీ సెల్ బాపట్ల జిల్లా సెక్రెటరీ గేరా మణి భూషణ్ ఆధ్వర్యంలో స్థానికుడైన 11వ వార్డు టిడిపి నేత ఉరిటి హరికృష్ణ తన అనుచరగణంతో కలిసి కోన రఘుపతి చేతుల మీదుగా వైసీపీ కండువా కప్పుకున్నారు. మాజీ సీఎం వైఎస్ జగనన్న, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి విజయం పార్టీ బలోపేతం కోసం కలిసి కృషి చేస్తామని అన్నారు.

## కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో పూలే జయంతి

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండ టలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలలో శనివారం ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసేవకురాలు సావిత్రిభాయిపూలే



జయంతి వేడుకల సందర్భంగా ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్)అధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఘనసన్మానం చేశారు. ప్రధానో పాధ్యాయుడు బోడప్రసాద్, యుటిఎఫ్ నాయకులు వి.సాంబశివరావు, జె.వెంకటరావు, యన్.వెంకటరామయ్య,ఎన్. తిరపతయ్య,కె.వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

కొల్లూరు,మేజర్‌న్యూస్: పిల్లలకు వయసుల వారీగా అందించాల్సిన టీకాలను సకాలంలో వేయించాలని ఏఎన్ఎం కృష్ణప్రియ అన్నారు. శనివారం గౌడ్ పాలెం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు వ్యాక్సిన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు ఎత్తులు బరువులు పరిశీలించి రికార్డులను నమోదు చేశారన్నారు. అనంతరం ఏఎన్ఎం కృష్ణప్రియ మాట్లాడుతూ పిల్లలకు తప్పనిసరిగా అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. పిల్లల తక్కువ బరువు ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల పిల్లలకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. గర్భవతులు ముందుగా గర్భం దాల్చిన వెంటనే తమ పేర్లను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి నెల వైద్య సహాయం తీసుకుంటూ బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు.



కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, నాగజ్యోతి, పార్వతి, సుబ్బమ్మ, తల్లులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పొగాకు ఉత్పత్తులకు భారీ పన్ను పెంపుపై ఫైఫా ఆందోళన

## రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని యూనియన్ హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సెంట్రల్ ఎక్సైజ్ చట్టం, 2025 అనంతరం జారీ చేసిన రేటు నోటిఫికేషన్ ద్వారా పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్నులు పెంచడంపై రైతులు, గ్రామీణ వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గిపోవడం, దేశీయ ధరలు స్థిరంగా ఉండటం, సాగు ఖర్చులు పెరగడం, నియంత్రణల కారణంగా సాగు విస్తీర్ణం తగ్గడం వంటి సమస్యలతో రైతులు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారు. ఈ క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఫార్మర్ అసోసియేషన్స్ 2026 నోటిఫికేషన్‌పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అతిగా విధించే పన్నులు వినియోగాన్ని తగ్గించలేవని, బదులుగా అక్రమ వ్యాపారం పెరిగి ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలుగుతుందని గత అనుభవాలు స్పష్టంగా చూపుతున్నాయి. తాజా పన్ను పెంపుతో వినియోగదారులు అక్రమంగా దిగుమతి చేసే, స్మగ్లింగ్ ఉత్పత్తుల వైపు మళ్లే ప్రమాదం ఉంది. దీని వల్ల భారతీయ రైతులు నష్టపోయి, విదేశీ ఉత్పత్తిదారులు లాభపడే పరిస్థితి ఏర్పడుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో వాణిజ్య పంటలు పండించే కోట్లాది రైతులు, వ్యవసాయ కార్మికుల తరపున పనిచేస్తున్న లాభాపేక్షలేని సంస్థ ఫైఫా అని పేర్కొన్నారు. అందుకే రైతుల జీవనోపాధిని కాపాడుతూ, స్మగ్లింగ్‌ను నిరోధించే విధంగా ఈ అధిక పన్ను పెంపును వెంటనే వెనక్కి తీసుకొని, ఆదాయ పరంగా తటస్థంగా (రెవెన్యూ న్యూట్రల్) కొత్త రేట్లు ప్రకటించాలని ఫైఫా ప్రభుత్వాన్ని కోరుతోంది.




## 5న జిల్లావ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో 'వీబీజీ
### – రాంజీపై ప్రత్యేక గ్రామ సభలు –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాలతో ఈనెల 5వ తేదీన ప్రకాశం జిల్లాలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో 'వీబీజీ – రాంజీ' పథకంపై గ్రామ స్థాయిలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ జీ.జోసెఫ్‌కుమార్ తెలియజేశారు. శనివారం పత్రికా ప్రకటన ద్వారా కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. ఈ గ్రామ సభలను పంచాతీయ సెక్రటరీ సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వీబీజీ – రాంజీ సిబ్బంది, గ్రామంలో పని చేసే ఉపాధి కూలీలు, మేట్లు, రైతులు, పంచాతీయ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఇతర గ్రామ స్థాయి ప్రభుత్వ అధికారులు పాల్గొని ఆదేశించారు. వీబీఈజ – రాంజీ చట్టం 2025లో పొందుపరిచిన అంశాలు, వాటి అమలు విధానం, అలాగే ఈ పథకంలో ఇటీవల చేసిన కొత్త మార్పులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడబడుతోందని వివరించారు.

## మహిళా ఉపాధ్యాయులకు సత్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. స్థానిక దాచూరి రామిరెడ్డి యుటిఎఫ్ కార్యాలయంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యుటిఎఫ్ మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ లు డివిఎల్ నరసింహారావు, కే శివాజీలు పాల్గొని మాట్లాడుతూ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలని, ఆమె చూపిన మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి మహిళ ఉపాధ్యాయురాలు చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నాయుడుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు సంపూర్ణ, దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష లను ఘనంగా సత్కరించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రోజారావు, చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, మహిళా ఉపాధ్యాయురాలు ఎన్ఎల్ శివ పార్వతి, పి హేమలత, సిహెచ్ జయప్రద, సత్యవతి రమాదేవి, మస్తాన్ బి ,హసీనా, అనురాధ ,తుమ్మ శ్రీదేవి లక్ష్మీరాజ్యం , మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ



కొమరోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రలతో పట్టాదార్ పాస్ పుస్తకాలను కొమరోలు మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో స్థానిక తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి శనివారం నాడు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రిసర్వే నిర్వహించి, రాజకీయపార్టీల బొమ్మలు, పేర్లు, గుర్తులతో భూహక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రతో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలను ముద్రించి, రీ సర్వే జరిగిన గ్రామాలలో పాసుపుస్తకాలు పంపిణీ జరిగేలా ప్రణాళికను రూపొందించడం జరిగిందని, అందులో భాగంగానే నేడు ఈ గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఆమె తెలియజేశారు.

# ఇంచార్జి ఆర్ఎంగా జి.సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ

## బస్టాండ్ అభివృద్ధికి చర్యలు : ఆర్టీసీ ఇడి నాగేంద్ర ప్రసాద్



మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రమైన మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీసీ జోన్ 3 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో నూతనంగా రీజినల్ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఇడి నాగేంద్ర ప్రసాద్ సమక్షంలో నూతన ఇంచార్జి ఆర్ఎమ్‌గా జి. సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ప్లాట్ ఫారం ల సంఖ్యను పెంచడంతో పాటు, టాయిలెట్స్ ఇతరాత్ర సౌకర్యాలను మెరుగుపరచనున్నామని అన్నారు. ఇందుకోసం టెండర్లను కూడా పిలవడం జరిగిందని, త్వరలోనే పనులు కూడా మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఏర్పడిన మార్కా పురం జిల్లాలో గిద్దలూరు, కనిగిరి, పొదిలి, మార్కాపురం మొత్తం 4 డిపోలు ఉన్నాయని, ఇందులో మొత్తం 320 బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. తమ సంస్థ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతో పాటు సురక్షితంగా తమ గమ్యస్థాలకు చేర్చేందుకు కృషి చేస్తుందని అన్నారు. శ్రీశైలం వెళ్ళు ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం మార్కాపురం డిపో నుండి 11 బస్సులను నడుపనున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని సర్వీసులు తిప్పనున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా 100 శాతం ఆక్యుపెన్సీ పెరిగిందని ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.నాగేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జి.సత్యనారాయణ, స్థానిక డిపో మేనేజర్ అవ్వారి నరసింహులు పాల్గొన్నారు.

## 5న జిల్లా కలెక్టర్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

సూర్య ప్రతినిధి, మార్కాపురం.

మార్కాపురం జిల్లా కేంద్రంలోని తర్లుపాడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆ ర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కాపురం జిల్లా పరిధిలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఎర్రగొండపాలెం నియోజక వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీన జరగవలసిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని, పిజిఆర్ఎస్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ




పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా శనివారం మండలం లోని రాములవీడు గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాత పాసుబుక్కులను సేకరించి, వాటిలో ఉన్న తప్పులను సవరించిన అనంతరం, అత్యంత పారదర్శకంగా రూపొందించిన రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు.

అనంతరం తహశీల్దార్ కృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ ఇమాంసా లు మాట్లాడుతూ భూ రీ-సర్వే ద్వారా భూములకు పూర్తి స్థాయి రక్షణ లభిస్తుందని, రైతులు తమ భూ రికార్డుల విషయంలో నిశ్చింతగా ఉండవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాదిరెడ్డిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు దోర్నాల అంజి రెడ్డి, మార్కాపురం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు పాశం నరసింహారాజు , సోమయ్య, వై. కొండలు యాదవ్, వై. కొండలు రెడ్డి, పొదిలి పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాసిం, పొదిలి ఏవో దేవిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ముని శీను, స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. నూతన పాసుపుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పంగులూరు, మేజర్ న్యూస్: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే మండలాన్ని అభివృద్ధి పథంలో నిలపాలని ఎంపీపీ తేళ నాగమ్మ అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని ఎంపీడీవో కార్యాలయంలో పంగులూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం మండల అధ్యక్షులు తేళ్ల నాగమ్మ అధ్యక్షతన చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సింగారావు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న బాపట్ల జిల్లా పేరును తొలగించి ఆస్థానంలో ప్రకాశం జిల్లా పేరును రాయించాలని అధికారులను కోరారు. అలవలపాడు గ్రామానికి చెందిన నన్నేసా అనే రైతు గత 50 సంవత్సరాలుగా 484 లో తనకు ఎకరా పొలం ఉందని, ఎప్పటినుంచో అది పట్టా భూమిగా ఉందని, ఆ భూమి మీద ఈపాటికి బ్యాంకు రుణం, సొసైటీలను తీసుకున్నానని చెప్పారు. అయితే రెవెన్యూ అధికారులు ఆ భూమిని ఆన్లైన్ నుండి తొలగించారని ఆరోపించారు. దీంతో బ్యాంక్ అధికారులు బ్యాంకు రుణం తీర్చమని తనపై ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు తక్షణమే తన పొలానికి ఆన్లైన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సింగారావు మాట్లాడుతూ 484 సర్వే నెంబరు చుక్కల భూమిగా ఉందని, ఆ భూమిని ఆన్లైన్ చేయటం వీలు కాదని చెప్పారు. అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో స్వరూప రాణి, డిప్యూటీ ఎంపీడీవో సుమంత్, ఎంఈఓ జి వీరాంజనేయులు, డాక్టర్ బాల రాజేశ్వరి , ఏవో సుబ్బారెడ్డి, పలు శాఖల అధికారులు తెలిపారు.



## ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ ఆదివారం కందుకూరు పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది. గుంటూరు పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని, పెదకాకాని ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు చేయనున్నారు.

## సి.ఐ రాజేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సొసైటీ డైరెక్టర్ ఓబయ్య



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్‌ను శనివారం మాదిరెడ్డిపాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సి.ఐ రాజేష్‌ను ఓబయ్య శాలువాతో సత్కరించి, పూలమాల వేసి ఘనంగా గౌరవించారు.అనంతరం ఓబయ్య మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందాలని, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో సి.ఐ రాజేష్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బత్తిన వెంకటరావు, చల్లా ఏడుకొండలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహొూత్సవానికి వెళ్ళిన సీతారాంపురం టిడిపి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని సీతారాంపురం గ్రామం నుంచి కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి శనివారం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణం చేస్తున్న సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి మండల రైతు అధ్యక్షులు కందుల వెంకటసుబ్బారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జిలాని, గ్రామ యూత్ అధ్యక్షుడు పాపా బత్తిని రవితేజ, నియోజకవర్గం మైనారిటీ సెల్ సభ్యుడు షేక్ మస్తాన్, నాయకుల గంగరాజు, ముని, గోపి, దేవవరం గ్రామ ఉపాధ్యక్షుడు ఆవులు బాషా, ఇబ్రహీం, కాసిం, పీరా, కందుల పుల్లారెడ్డి, ఈ కార్యక్రమానికి బయలుదేరారు. వారందరికీ కూడా గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి అభినందనలు తెలియచేశారు.

# సాగునీటిపారుదలకు గొట్టిపాటి సైన్యం చేయుత

**200 ఎకరాల సాగుభూమికి నీటి పరిష్కారం**



పంగులూరు, మేజర్‌న్యూస్: సాగునీటిపారుదలకు ఆటంకంగా ఉన్న కాలువను గొట్టిపాటి అభిమానులు తన సొంత డబ్బు తో బాగు చేయించి సుమారు 200 ఎకరాల భూమి సాగుదలకు తన చేయూతను అందించారు. మండలంలోని నూజిలపల్లి గ్రామంలో గల పమిడిపాడు మేజర్ కింద ఉన్న 3ఆర్ మైనర్ కాలువ గత నాలుగు సంవత్సరాల నుండి నీటిపారుదలు లేకుండా ఉంది. గ్రామానికి దక్షిణం వైపున గల ఈ కాలువ పంగులూరు నుంచి ఒంగోలు పోవు ఆర్ అండ్ బి రోడ్డులో ఎన్ఎస్పి కాలవపై కల్వర్టు ఉంది. దీంట్లో మట్టి, చెత్తాచెదారం నిండిపోయి, నీటిపారుదలకు ఆటంకంగా ఉంది. ఈ తూము గుండా చుక్క నీరు కూడా బయటకు రాకపోవడం వలన సుమారు 200 ఎకరాలకు చెందిన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో ఎకరానికి నీళ్లు పెట్టాలంటే సుమారు పదివేల రూపాయలు రైతులకు ఖర్చవుతుంది. గత నాలుగు సంవత్సరాలు నుండి వేలాది రూపాయలు ఖర్చుపెట్టి రైతులు పొలాలను సాగు చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన గ్రామానికి చెందిన గొట్టిపాటి సైన్యం గొట్టిపాటి కాజా స్వామి, పెంట్యాల కొండలరావు, విప్పర్ల పోతురాజు, కవల లక్ష్మయ్య తన సొంత డబ్బులతో నీటిపారుదలకు ఆటంకం గా ఉన్న తూములోని మట్టి ,చెత్తాచెదారాన్ని తీయించారు ఆ కాలవ మీద పడిన గండిని గ్రావెల్ తో పూడిపించారు దీంతో ఆ తూము గుండా నీటిపారుదలకు సుగమనమైంది. ఇప్పుడు నీరు నేరుగా కాలువలోకి ప్రవహిస్తుంది. ఈ 200 ఎకరాల భూమిలో రైతులు మొక్కజొన్న ,ఎర్రజొన్న ,మిర్చి, పొగాకు, వంటి పంటలను సాగు చేశారు. గతంలో ఎకరాకు 10 వేల రూపాయలు ఖర్చుపెట్టిన రైతులు, ఇప్పుడు ఎకరాకు 5 వేల రూపాయలతో భూమిని తడుపుకుంటున్నారు. ఖర్చు తగ్గటంతో పాటు, శ్రమ కూడా తగ్గిందని రైతులు చెబుతున్నారు. తమ భూములకు సాగునీటి సమస్యను పరిష్కారం చేసిన గొట్టిపాటి సైన్యానికి అభినందనలు తెలుపుతున్నారు

# సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరణ



పంగులూరు, మేజర్‌న్యూస్: పత్రికా రంగంలో తనదైన ముద్ర వేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక సూర్య అని ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. మండల కేంద్రము పంగులూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తేల నాగమ్మ, వైఎస్ ఎంపిపి యర్రం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి సూర్య పత్రిక కృషి చేస్తుందని అన్నారు. పత్రిక యాజమాన్యాన్ని, విలేకరులను అభినందించారు. సూర్య పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, పాఠకులకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేల నాగమ్మ, వైస్ ఎంపిపి యర్రం శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో స్వరూప రాణి, డిప్యూటీ ఎంపీడీవో సుమంత్, ఎంఈఓ జి వీరాంజనేయులు, డాక్టర్ బాలరాజేశ్వరి, ఏవో సుబ్బారెడ్డి, సూర్య పత్రిక విలేఖరి యం శ్రీహర్ష పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆకలితో ఎవ్వరూ ఉండకూడదు: మల్లిఖార్జునరెడ్డి




పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం పేదలకు, కూలీలు, ఉద్యోగ రహిత కుటుంబాలకు నిజమైన ఊరటను అందించింది. ఈ కార్యక్రమాన్ని రవణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీస్పెషలిటీ హాస్పిటల్, యువ సముద్రం ఫౌండేషన్, నెక్స్ జెన్ రోబోటిక్స్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రోజూ కష్టపడే కూలీలు, పేదలు ఆకలితో ఉండటం చూస్తే మనసు కదిలిపోతుందన్నారు. ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అవసరమైన వారికి పోషక విలువతో కూడిన భోజనం అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సేవా భావంతో, లాభాపేక్షలేని విధానంలో ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డాక్టర్ పి.మల్లికార్జున రెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.జయ రామిరెడ్డి, జయరామిరెడ్డి, మాధవరెడ్డి, దీప్తి ప్రియ, మల్లికార్జున రెడ్డి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు నివాళులు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారపేట పంచాయతీ సోమవారిపేట గ్రామంలో జనసేన కార్యకర్త నారా శేఖర్ తండ్రి చిన్న శంకర్ పార్ధివ దేహానికి పూల మాల వేసి నివాళర్పించిన జనసేన పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు, బెస్తవారపేట మండల అధ్యక్షులు మధుసుధన్ రెడ్డి, కంభం మండల అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాద్, జనసేన మండల నాయకులు పాలబత్తిని శ్రీనివాసులు, పగిడి రమణ, కుటుంబ సభ్యులను పరామర్శించి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమవారపేట గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.




## బాల్య వివాహాలు జరిపితే కఠినచర్యలు

**అద్దంకి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల**

పంగులూరు, మేజర్‌న్యూస్:యుక్త వయసు వచ్చేవరకు మగపిల్లలు కానీ, ఆడపిల్లలు కానీ వివాహాలు చేయవద్దని, బాల్యవివాహాలకు పాల్పడితే కఠినమైన శిక్షకు బాధ్యులు అవుతారని అద్దంకి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల అన్నారు. మండలంలోని మండలంలోని ముప్పవరం గ్రామంలో గల శ్రీ పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరి కమిటీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మండల న్యాయ అధికార సేవా సంస్థ అద్దంకి ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. మగ పిల్లలకు 21 సంవత్సరాలు, ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లిళ్లు చేయాలని ఆమె కోరారు. అందరూ బాగా చదువుకోవాలని, మంచి భవిష్యత్తును పొందాలని అప్పుడే పెళ్లిళ్లు చేసుకోవాలని అఖిల కోరారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని, బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు టీఎం శ్రీను, ఎం. ప్రకాష్, ఎస్ కె ఎం రఫీ, జూనియర్ న్యాయవాది ధనుంజయ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ప్రసాదు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలో రూ.8.25 కోట్లతో అభివృద్ధి పనులు: వై.రామకృష్ణయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో (డి.ఎం.ఎఫ్) డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ రూ. 8.25కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమో దం లభించిందని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య తెలి పారు. వాటిల్లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ (డి.ఎం.ఎఫ్) నిధుల క్రింద చీమకుర్తి పురపాలక సంఘంలోని వివిధ వార్డుల యందు జజ రోడ్లు & డ్రెయిన్లు నిర్మించుటకు రూ. 250లక్షలు చీమకుర్తి పురపాలక సంఘం నందు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ (ఞవీఖీ) నిధులతో స్వయం సహాయక బృందాల సమావేశం / రీడింగ్ రూమ్ / లైబ్రరీ / స్పోర్ట్స్ యుటిలిటీ/ స్కిల్ సెంటర్ యునిక్ మరియు ఐకానిక్ భవనమును అంబేద్కర్ నగర్ నందు నిర్మించుటకు రూ. 100 లక్షలు..చీమకుర్తి పురపాలక సంఘం నందు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ (డి.ఎం.ఎఫ్ ) నిధులతో దర్శి రోడ్డులోని సర్వే నంబర్లు 778/1, 797. 798 /1 వద్ద డెన్స్ ఫారెస్ట్ / అర్బన్ ఫారెస్ట్ /డిఎంఎఫ్ వసం ఏర్పాటు చేయుటకు రూ. 120.00 లక్షలు..చీమకుర్తి పురపాలక సంఘం నందు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ (డి.ఎం.ఎఫ్) నిధులతో 17వ వార్డులోని ఫాక్టరీ ఏరియా నందు జజ రోడ్డు నిర్మించుటకు రూ. 250 లక్షలు...చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలోని క్రిస్టియన్ పాలెం బరియల్ గ్రౌండ్ నందు నీటి కాలువ నిర్మించుటకు రూ. 30.00 లక్షలు మరియు క్రిస్టియన్ పాలెం నందు కమ్యూనిటీ హాలు నిర్మించుటకు రూ. 75.00లక్షలకు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య తెలిపారు.

## వై.వి.సుబ్బారెడ్డికి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం రాజ్యసభసభ్యులు మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డిని శనివారం ఒంగోలులోని ఆయన నివాసంలో పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. 2026 నూతన సంవత్సర సందర్భంగా ఆయనకు శుభా కాంక్షలు తెలియజేసి, గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి. రమణారెడ్డి, కంభం ఏఎంసీ మాజీ చైర్మన్ వై. వెంకటేశ్వరరావు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు, కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఐ. హరిత మార్గదర్శకత్వంలో జరిగింది. కార్యక్రమంలో కళాశాల హెచ్.ఓ.డి లు, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు మరియు సామాజిక సంస్కర్త అయిన సావిత్రిబాయి ఫూలే స్మరించుకుంటూ, మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన అపూర్వ సేవలను వక్తలు గుర్తు చేశారు. ఆమె జీవిత చరిత్ర, విద్యాపై చూపిన అంకితభావం, మహిళా సాధికారతకు చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన డా. జి. శ్రీనివాస్ రావు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ. హరిత ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం జ్ఞానమే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణను కూడా అందించాలని అన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యా రంగంలో మరింత ఉత్తమ సేవలు అందించాలనే సంకల్పంతో వేడుక ముగిసింది.



## గొప్ప విద్యావేత్త సావిత్రి బాయిపూలే: మిరియం

ఉలవపాడు మేజర్‌న్యూస్: కుల వ్యవస్థ కు వ్యతిరేకంగా మహిళల విద్య హక్కుల కోసం పోరాడిన గొప్ప విద్యా వేత్త సావిత్రిబాయి పూలే అని 139 బిసి కులాల జెఎసి రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు శనివారం తెలిపా రు. సావిత్రి బాయి జయంతి సంధర్భంగా కరేడులో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని కుల వివక్షకు గరవుతున్న శూద్రుల విద్యకోసం కోసం తన భర్త, భారత దేశ ప్రథమ సామాజిక వేత్త అయిన జ్యోతి బాయ్ పూలే ప్రోత్సాహంతో దేశ చరిత్రలో ఉపాద్యాయ వృత్తి చేపట్టిన మొట్టమొదటి మహిళా సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. స్త్రీ వాద ఉద్యమకారిణి, మహిళాసేవా మండళ్ అనే సంస్థను స్థాపించి మహిళల హక్కులను స్త్రీ పురుష సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. 1973 లో జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక సమాజం ద్వారా కులాంతర వివాహాల జరపించి కులరహిత సమాజం కోసం కృషి చేశారు. ఈ కార్యక్రమంలో దారా శ్రీనివాసులు, సాదం శివకుమార్, చిట్టా శ్రీనివాసులు రెడ్డి, మావులూరి బాబు, రేగలగడ్డ వెంకటసుబ్బయ్య, ఆసోది శ్రీనివాసులు, కోణం వెంకారెడ్డి, చేతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## టిడిపి అధ్యక్షులు 'ఉగ్ర'కు పోతిరెడ్డి అభినందనలు

పామూరు, మేజర్‌న్యూస్ : కనిగిరి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులుగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శనివారం సాయంత్రం ఒంగోలులో ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు పోతిరెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొని ఉగ్రకు అభినందనలు తెలిపారు. పార్లమెంట్ స్థాయి బాధ్యతలు ఉగ్ర నాయకత్వానికి కొత్త బలం చేకూరుస్తాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతంలో ఉగ్ర నరసింహారెడ్డి పాత్ర మరింత కీలకమవుతుందని అభిప్రాయపడ్డారు.

## మహ్మదాపురం హైస్కూల్‌లో ఫూలే జయంతి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురం నందు భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవమును ఘనంగా జరిపారు. మొదట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊరే రాధాకృష్ణ, ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు మరియు పాఠశాల సిబ్బంది జ్యోతి రావు పూలే, సావిత్రీబాయి పూలే ల చిత్రపటములకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రధానోపాధ్యాయులు ఊరే రాధాకృష్ణ సావిత్రీ బాయి పూలే మహిళల అభ్యున్నతికి చేసిన కృషిని చక్కగా వివరించారు. మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు సావిత్రీబాయి పూలే కుల, పిత ృస్వామ్య వ్యవస్థలపై ఎలా పోరాటం చేశారో తెలిపి, బడుగు బలహీన వర్గాలకు వారి చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు మహిళా సాధికారత కోసం సావిత్రీబాయి పూలే చేసిన కృషిని తెలియజేశారు. పాఠశాల మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని సన్మానించారు. అనంతరం విద్యార్థులు పూలే జీవిత చరిత్రపై ప్రదర్శించిన లఘు నాటిక, సాంస్కృతిక కార్యక్ర మాలు చూపరులను ఎంతగానో ఆకట్టు కున్నా యి. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యా య, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫూలే జయంతి



కనిగిరి ,మేజర్ న్యూస్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 196 వ జయంతి, మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం కనిగిరి లోని ఏబి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని, సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువు నేర్చుకుని తనలాగా చదువుకు దూరమైన ఎంతోమంది మహిళలకు చదువు నేర్పి భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా పేరు పొందారని కొనియాడారు. మహిళలను ఆమె ఎంతగానో ప్రోత్సహించారన్నారు. సావిత్రిబాయి పూలే మహిళలకు చేసిన సేవలను పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.కె నాయబ్ రసూల్, ఈర్ల విజయరామరాజు, కోశాధికారి పట్నం నరసింహం, సీనియర్ నాయకులు గౌరవ అధ్యక్షులు దేవరాజు గట్టు శివ కాశయ్య, బొప్పరాజు వెంకట సుబ్బారావు, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకూరి చిన్న కాశయ్య, తొగటవీర క్షత్రియ రాష్ట్ర నాయకులు సిగ కృష్ణారావు, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ద్రోణాదుల చెంచులు, కండ్లకుంట గురు ప్రసాద్, వడ్డెర నాయకులు బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ అశోక్‌రెడ్డికి ఘన సన్మానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల తాసిల్దార్ సిహెచ్. అశోక్ రెడ్డిని శాలు వలతో గిఫ్టుతో శనివారం ఘనంగా సన్మానించి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం జిల్లా పార్టీ ఉపా ధ్యక్షులు ఏరువా. మల్లికార్జున రెడ్డి. సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి, వల్లభనేని కాశయ్య (లాయర్), జనసేన మండల పార్టీ అధ్యక్షులు కేతి. వెంకట మోహన మురళి, మైనార్టీ నాయకులు. ఎస్.కె. మంజూరు, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్ గుండా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్ఐ వెలుదండ్ల నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఫూలే ఆశయాల సాధనకు పునరంకితమవుదాం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా, ఆమె ఆశయాల సాధనకు పునరంకిత మౌదామంటూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత అన్నారు. ఈరోజుగిద్దలూరులో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో పలువురు బీసీ నాయకులతో కలిసి, ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో బి.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఓ.వెంకటయ్య యాదవ్, జె.బాలయ్య యాదవ్, గిద్దలూరు పట్టణ బి.సి.సంక్షేమ సంఘము అధ్యక్షుడు అద్దంకి. మధుసూధనరావు, విశ్వ బ్రాహ్మణ సేవా సంఘము అధ్యక్షుడు బంగారు.శ్రీనివాసా ఆచారి ,నీలోజి.సురభయ్య ఆచారి, శాలివాహన నాయకులు సుండి. వెంకట రమణ, దగ్గుపాటి. శేఖర్, అద్దంకి. జనార్దన్, కోటపాటి. ప్రసాద్, వడ్లమూడి. ఆంజనేయులు, పలుకురి. వెంకటేశ్వర్లు, సుండి. శ్రీనివాసులు , నాయి బ్రాహ్మణ సంఘము నాయకులు తొండమల్లు. బ్రహ్మయ్య, తొండ మల్లు. వెంకటేశ్వర్లు, తొండ మల్లు. నరసింహులు, రజక సంఘం నాయకులు పాలకవీటి చెన్నయ్య, అలసందల. పాండు, ఇతర బి.సి.సోదర, సోదరీమణులుల పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఉగ్ర ప్రమాణస్వీకారానికి తరలిన టిడిపి శ్రేణులు

సియస్‌పురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడుగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణీస్వీకారం చేస్తున్న కార్యక్రమానికి శనివార మండల కేంద్రమైన సియస్‌పురం నుండి టిడిపి కూటమి శ్రేణుల భారీగా పలు వాహనాల్లో ఒంగోలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, బొమ్మన బోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, ఎస్సీ మాలకొండయ్య, బోయళ్ల నారాయణ రెడ్డి, చెరుకుపల్లె వెంకట రెడ్డి, ఉప సర్పంచ్ పి.నరసయ్య, గ్రంధి హేమసుందరం, నాయుడు నారాయణ, పి.మాల్యాద్రి పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రి బాయి ఫూలే జయంతి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: సావిత్రిబాయి పూలే 196వ జయంతి సందర్భంగా, పెద్దపట్టపుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, కె హరి ప్రసాద్ అధ్యక్షతన జయంతి కార్యక్రమము శనివారం జరిగినది. ఈ భారత దేశపు తొలి మహిళ ఉపాధ్యాయు ని, సంఘ సంస్కర్త, రచయిత, భారత క్రాంతి జ్యోతి, సావి త్రిబాయి అని 1848వ సంవత్సరంలోనే మహారాష్ట్రలో పూణేలో బాలికల కోసం పాఠశాలను నిర్మించి హాస్టల్స్ ను నిర్మించి ఉచిత విద్యను అందించిన మహోన్నత మైన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని గణిత ఉపాధ్యా యుని డి నీరజ విద్యార్థులకు వివరించారు. మూఢన మ్మకాల గురించి సనాతన ధర్మాన్ని గురించి బాలికల విద్యను గురించి అణగారిన వర్గాల అణచివేత గురించి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పాఠశాల సెక్రటరీ సుదర్శి భాస్కరరావు. వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



పంగులూరు, మేజర్ న్యూస్: ఈ సర్వే జరిగిన గ్రామాలలో రాజముద్రతో నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తున్నట్లు మండల తాసిల్దార్ సింగారావు అన్నారు. మండలంలోని అలవలపాడు లో పట్టాదారుపాస్ పుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. రైతులు గతంలో తమ వద్ద ఉన్న పాస్ పుస్తకాలను ఇచ్చి కొత్త పాస్ పుస్తకాలను తీసుకోవాల్సిందిగా కోరారు.